**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జీలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిసెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

ఎడిటర్ : రామిసెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక


**కావలెను**

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జీలు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిసెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

సంపుటి : 02 సంచిక :223 ఎడిటర్ : రామిసెట్టి శ్రీనివాసరావు, శనివారం.19.07.2025 పేజీలు :8, వెల : రూ.4

## రెండ్రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ : చంద్రబాబు



అమరావతి, పలనాడు జ్యోతి : పరిశుభ్ర ఇంధనం కోసం గ్రీన్ హైడ్రోజన్‌పై రాష్ట్రాన్ని గ్లోబల్ లీడర్‌గా తీర్చిదిద్దాలన్న సంకల్పాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అమరావతిలో జరిగిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం, హైడ్రోజన్ ఉత్పత్తికి అవసరమైన మౌలిక వనరులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.గ్రీన్ హైడ్రోజన్‌ను అందుబాటులోకి తేవాలంటే నూతన సాంకేతికత అవసరమని సీఎం అన్నారు. విశ్వవిద్యాలయాలు, పరిశోధకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇది గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించేందుకు కీలకంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

2070 నాటికి కార్బన్ లేని ఇంధనాలకు దారితీసే దిశలో ముందడుగు

దేశ లక్ష్యాన్ని గుర్తుచేసిన సీఎం, 2070 నాటికి కర్బన్ రహిత భారత్ సాధించాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దీనిలో భాగంగా గ్రీన్ హైడ్రోజన్ కీలక పాత్ర పోషించనుందని చెప్పారు. 2030 నాటికి 500 గిగావాట్ల ఉత్పత్తి లక్ష్యంగా ప్రధాని మోదీ ఇప్పటికే ప్రకటన చేశారని గుర్తు చేశారు.ఏపీలో ఇప్పటికే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. విశాఖపట్నంలో ఎన్టీపీసీ ప్లాంట్ నిర్మాణంలో ఉంది. కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు కూడా త్వరలో మొదలవనుందని తెలిపారు.

రూ.51 వేల కోట్లకు అవగాహనా ఒప్పందాలు

సదస్సులో భాగంగా UKకు చెందిన యమ్నా సంస్థ రూ.16 వేల కోట్లతో నెల్లూరులో ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. మరోవైపు, కేవస్‌ఎహెచ్ ఇన్ఫ్రా సంస్థ మచిలీపట్నంలో రూ.35 వేల కోట్ల పెట్టుబడితో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ప్లాంట్లు నిర్మించనుంది. సీఎం సమక్షంలో జరిగిన ఈ ఒప్పందాలు రాష్ట్రానికి కీలక ముందడుగు.

గ్రీన్ హైడ్రోజన్: భవిష్యత్తు ఇంధన గేమ్‌చేంజర్

సాంప్రదాయ ఇంధన వనరుల కారణంగా పెరుగుతున్న కాలుష్యానికి గ్రీన్ హైడ్రోజన్ ఉత్తమ ప్రత్యామ్నాయమని సీఎం చెప్పారు. సామాన్య ప్రజలకు ఇది తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండేలా చూడటమే లక్ష్యమని స్పష్టంచేశారు.

## బిహార్ ఎన్నికలకు మోదీ కొత్త నినాదం- కాంగ్రెస్, ఆర్జేడీపై ప్రధాని తీవ్ర విమర్శలు



బిహార్,పలనాడు జ్యోతి : త్వరలో ఎన్నికలు జరగనున్న బిహార్లో పర్యటించిన ప్రధాని మోదీ, కాంగ్రెస్, ఆర్జేడీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు పేదలు, బలహీన వర్గాల పేరిట రాజకీయాలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. పేదల నుంచి భూములు తీసుకున్నా ఇప్పటికీ వారికీ ఉద్యోగాలు ఇవ్వాలనే విషయాన్ని పట్టించుకోవట్లేదని ఆరోపించారు. యూపీఏ పాలనలో బిహార్పై ప్రతీకార రాజకీయాలు చేశారని విమర్శించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఆయన, మోతీహారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఎన్నికల నేపథ్యంలో 'బనాయేంగే నయా బిహార్, ఫిర్ ఏక్ బార్ ఎన్డీఏ సర్కార్' అనే కొత్త నినాదాన్ని ఇచ్చి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు.

"కేంద్రంలో కాంగ్రెస్, ఆర్జేడీతో కూడిన యూపీఏ ప్రభుత్వం ఉన్న 10ఏళ్ల కాలంలో బిహార్కు కేవలం రూ.2లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. ఇక్కడి నీతీశ్ కుమార్ ప్రభుత్వంపై ప్రతీకారం తీసుకున్నారు. అదే 2014లో నాకు కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఇచ్చారు. కానీ నేను అధికారంలోకి వచ్చాకా ఈ ప్రతీకార రాజకీయాలకు ముగింపు పలికాను. గత 10ఏళ్ల ఎన్డీఏ పాలనలో బిహార్ అభివృద్ధికి అనేక నిధులు కేటాయించాను. అంతకుముందు ఎన్నడూ లేని విధంగా బిహార్ అభివృద్ధి చెందింది. బిహార్ అభివృద్ధి చెందింతే దేశం కూడా ప్రగతి పథంలో నడుస్తుంది. అయితే, ఇక్కడి యువతకు ఉపాధి కల్పించినప్పుడే బిహార్ అభివృద్ధి చెందుతుంది."

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి


ఇప్పటి తరానికి రెండు దశాబ్దాల పాటు కాంగ్రెస్, ఆర్జేడీ పాలనలో బిహార్ ఎంత వెనుకబడిందనే విషయాలు తెలియాలని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు. పేదలకు సంబంధించిన ధనం వారికి చేరడం అసాధ్యంగా మారిందని గుర్తు చేశారు. ఆనాటి పాలనలో పేదల నుంచి నిధులను ఎలా దోచుకోవాలనే ఆలోచన ఉండేదని ఆరోపించారు.

"21 శతాబ్దంలో ప్రపంచ వాయువేగంతో ముందుకు దూసుకెళ్తుంది. ఒకప్పుడు పశ్చిమ దేశాల చేతుల్లోనే అధికారం ఉండేది. కానీ ఇప్పుడు తూర్పు దేశాలు సైతం తమ బలాన్ని చూపిస్తున్నాయి. తూర్పున ఉన్న దేశాలు అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నాయి. అలాగే మనం దేశంలో ఉన్న తూర్పు రాష్ట్రాలు కూడా ప్రగతి పథంలో నడవాలి. తూర్పు భారతం అభివృద్ధి చెందాలంటే తప్పకుండా బిహార్లో మార్పు రావాలి. అందుకు కావాల్సిన పనులను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కలిసి ముమ్మరంగా చేస్తున్నాయి."

నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

"కాంగ్రెస్, ఆర్జేడీలు పేదలు, దళితులు, అణగారిన వర్గాలు, ఆదివాసీల పేరుతో రాజకీయాలు చేశాయి. సమాన అవకాశాలే కాకుండా తమ కుటుంబం తప్ప ఇతరులను గౌరవించలేదు. వారి అహంకారాన్ని మొత్తం బిహార్ చూస్తోంది. వారి నుంచి బిహార్‌ను కాపాడాల్సి ఉంది. నీతీశ్ బృందం, బీజేపీ బృందంసహా మొత్తం ఎన్డీయే ఎన్నోఏళ్లుగా శ్రమిస్తున్నాయి. చంద్రమోహన్ రాయ్ వంటి వారు మార్గదర్శనం చేశారు. మనమంతా కలిసి బిహార్ అభివృద్ధిని వేగవంతం చేయాలి. మనమంతా కలిసి బిహార్ బంగారు భవిత కోసం ముందుకు సాగాలి. నవ బిహార్ చేద్దాం- మరోసారి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దామని సంకల్పం తీసుకుందాం." అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి వేళాయె - ఏర్పాట్లపై అధికారుల దృష్టి



అమరావతి, పలనాడు జ్యోతి : ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి ఆర్టీసీ అధికారులు సమగ్రంగా అధ్యయనాన్ని చేస్తున్నారు. ఎక్కడికక్కడ జిల్లా పరిధిలో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టత ఇచ్చిన నేపథ్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో తిరుగుతున్న బస్సులెన్ని? ఎంతమంది ప్రయాణిస్తున్నారు? ఉచిత పథకం అమల్లోకి వస్తే రద్దీ ఎంతమేర పెరుగుతుంది? తదితర అంశాలపై అంచనాలను సిద్ధం చేస్తున్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ అమల్లో భాగంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తెస్తోంది. పెరిగే రద్దీకి తగ్గట్టుగా బస్సుల సంఖ్యను పెంచాలని ఇటీవల సీఎం చంద్రబాబు ఆదేశించారు. అందుకుగాను కొత్త బస్సులను కొనుగోలు చేయాలా? లేదా అద్దె బస్సులు తీసుకోవాలా? అనే దానిపై చర్చించిన నేపథ్యంలో అధికారులు లెక్కలు తీస్తున్నారు. పక్క రాష్ట్రాల్లో అమలవుతున్న ఈ పథకాన్ని ఇప్పటికే మంత్రుల కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదించిన విషయం తెలిసిందే.

91.5 శాతం ప్రయాణికులు: ఆర్టీసీలో ప్రస్తుతం 11,449 బస్సులు ఉన్నాయి. వీటిల్లో ప్రధానంగా పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ బస్సులన్నింటితో కలిపి మొత్తం 6,561 బస్సులున్నాయి. ఇవన్నీ ఎక్కువగా ఉమ్మడి జిల్లాల్లోనే రాకపోకలు సాగిస్తున్నాయి. 1,897 ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉన్నాయి. అయితే వీటిలో దాదాపు 70 శాతం ఉమ్మడి జిల్లాలలోనే తిరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు.

వీటన్నింటితో కలిపి మొత్తం పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లన్నీ దాదాపు 8,458 బస్సులు ఉన్నాయి. ఇవన్నీ ఉమ్మడి జిల్లాల లోపలే తిరుగుతుండటం గమనార్హం. ప్రస్తుతం ప్రయాణిస్తున్న వారి లెక్కలను గమనించినట్లయితే పొరుగు జిల్లాలకు 8.5 శాతం మంది మాత్రమే ప్రయాణిస్తున్నట్లు వెల్లడైంది. మిగిలిన 91.5 శాతం ఉమ్మడి జిల్లాలలోనే ప్రయాణిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

బస్టాండ్ వసతులపైనా దృష్టి: ఉచిత బస్సు ప్రయాణంతో మరింత రద్దీ పెరగనున్న నేపథ్యంలో బస్టాండ్లలో వసతులు పెంచడంపైనా ఆర్టీసీ అధికారులు దృష్టి పెట్టారు. ప్రధానంగా 19 బస్టాండ్లలో నీటి శుద్ధి ప్లాంట్ల ద్వారా తాగునీటిని అందరికీ అందుబాటులో ఉంచనున్నారు. వీటి కోసం రూ.1.6 కోట్ల వ్యయంతో బస్టాండ్లలో మరుగుదొడ్ల మరమ్మతులను నిర్వహించగా, మరో రూ.2.5 కోట్లతో మరికొన్నింటిని సైతం నవీకరిస్తున్నారు. అంతేకాకుండా 3 సీట్లతో కూడిన 596 బెంచీలను ఇప్పటికే పలు బస్టాండ్లలో అమర్చారు. బస్టాండ్లలో మరమ్మతులు, పెయింటింగ్ పనులను త్వరగా పూర్తిచేసేలా అధికారులు పనుల్లో వేగాన్ని పెంచారు.

ఉమ్మడి జిల్లాల్లో ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సుల వివరాలు

పాత జిల్లాలు, కొత్త జిల్లాలవారీగా ప్రస్తుతం ఆయా కేటగిరీల్లో తిరుగుతున్న బస్సులు, రాకపోకలు సాగిస్తున్నవారి సంఖ్య, గ్రామీణ ప్రాంతాల్లో తిరిగే పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగుతో పాటు సిటీ బస్సులపైనా అధికారులు లెక్కలు తీస్తున్నారు.

గుంటూరు, బాపట్ల జిల్లాలలో ఉచిత బస్సుల ప్రయాణ అవసరాలకు గాను సుమారు 40 బస్సులు అదనంగా అవసరమని అధికారులు అంచనా వేశారు.

ప్రస్తుతం ఉన్న బస్సుల సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడం, స్పేర్‌గా ఉన్నవాటిని ఫిట్‌గా ఉంచడంపై సైతం అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం.

పథకం అమలుకు సంబంధించి విధివిధానాలు, మార్గదర్శకాలు విడుదల కావాల్సి ఉందని ఆర్టీసీ బాపట్ల రీజనల్ మేనేజర్, గుంటూరు ఇన్‌ఛార్జి ఆర్ఎం సామ్రాజ్యం చెప్పారు. రద్దీ పరిస్థితులపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు.

## ఆర్థికాభివృద్ధికి సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలే కీలకం: టాస్క్‌ఫోర్స్ కమిటీ



అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీ ఆర్థికాభివృద్ధిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలే కీలకమని స్వర్ణాంధ్ర దార్శనిక పత్రం-2047 టాస్క్‌ఫోర్స్ కమిటీ రాష్ట్రానికి తెలిపింది. చిన్న పరిశ్రమలు చిగురించేలా కృషి చేయాలని సూచించింది. దీని కోసం ఇతర రాష్ట్రాల్లోని మేలైన విధానాలను అనుసరించాలని నివేదికలో పేర్కొంది. తమిళనాడులో లాగా ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బ్యూరో ఏర్పాటు చేయాలని సూచించింది.

రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కీలకపాత్ర పోషిస్తాయని ఈ రంగం అభివృద్ధికి ఇతర రాష్ట్రాల్లోని అత్యుత్తమ విధానాలను అవలంబించాలని స్వర్ణాంధ్ర దార్శనిక పత్రం-2047 లక్ష్యంపై ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ కమిటీ సూచించింది. భారీ, మెగా పరిశ్రమలతో పోలిస్తే దాదాపు 10 రెట్ల ఉపాధి అవకాశాలు వీటిలో వస్తాయని వెల్లడించింది. వాటి కోసం అనువైన వాతావరణం పెంపొందించాలని పేర్కొంది.

అనువైన వాతావరణంలో ఉత్పత్తి: ఎంఎస్ఎంఈల కోసం ప్రతి పారిశ్రామిక పార్కులో కామన్ ఫెసిలిటీ సెంటర్ల ఏర్పాటుకు తక్కువ ధరకు 5 నుంచి 10 ఎకరాలు కేటాయించాలని టాస్క్‌ఫోర్స్ కమిటీ సూచించింది. ఛార్టెడ్ ఎకౌంటెంట్, సివిల్ ఇంజినీర్, ఆర్థిక, సాఫ్ట్‌వేర్ నిపుణులతో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని పేర్కొంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా మెంటార్‌షిప్ అందించి సిక్ యూనిట్ల నిర్వహణ సమస్యలను పరిష్కరించాలని కమిటీ నివేదికలో పేర్కొంది.

ప్లగ్ అండ్ ప్లే విధానంలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం, ఉత్పత్తి సౌకర్యాలు కల్పించాలని రంగాల వారీగా ఎంఎస్ఎంఈలను స్థాపించాలని సూచించింది. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి ప్రధాన పారిశ్రామిక కేంద్రాలకు సమీపంలో ఏపీ ఉండటంతో పాటు సముద్ర ఉత్పత్తులు, ప్లాస్టిక్ రంగాల వంటి వాటిపైనా రాష్ట్రానికి వెసులుబాటు ఉందని పేర్కొంది.

రుణాలివ్వాలి: ఎంఎస్ఎంఈ సెక్టార్‌లో విదేశీ పెట్టుబడులకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని టాస్క్‌ఫోర్స్ కమిటీ సూచించింది. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అన్ ఎంప్లాయిడ్ యూత్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం, న్యూ ఎంటర్‌ప్రెన్యూర్, ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ స్కీంల కింద రుణాలు ఇవ్వాలని పేర్కొంది.

పారిశ్రామిక ప్రాంతాల్లో ఎంఎస్ఎంఈల కోసం ప్రత్యేక బ్యాంకు శాఖలు ఏర్పాటు చేయాలని తెలిపింది. క్రెడిట్ గ్యారంటీ ఫండ్ ట్రస్ట్ కింద రుణాలు అందించేలా బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో ఒప్పందం చేసుకోవాలని సూచించింది. ఎంఎస్ఎంఈలకు ఆర్థిక మద్దతు కోసం తమిళనాడు ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు రూ.1,000 కోట్ల మూలధన నిధిని అందించాలని నివేదికలో పేర్కొంది.

ఎంఎస్ఎంఈ కోసం వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న మరికొన్ని విధానాలను టాస్క్‌ఫోర్స్ కమిటీ సూచించింది. విపత్తులు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎంఎస్ఎంఈల భద్రతకు తమిళనాడు ప్రత్యేక బీమా పథకం ఏర్పాటు చేసినట్లు తెలిపింది. సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు ఎక్స్‌ప్రెస్‌వే కారిడార్‌లలో ఉత్తరప్రదేశ్ 50 శాతం ప్లాట్‌లు కేటాయించినట్లు వివరించింది. రాష్ట్ర చిన్న పరిశ్రమల అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసే పారిశ్రామికవాడల్లో కనీసం 30 శాతం కేటాయించినట్లు నివేదికలో తెలిపింది.

అభివృద్ధికి ప్రణాళిక: ఎంఎస్ఎంఈ యూనిట్ ఉత్పత్తిలోకి వచ్చినప్పటి నుంచి ఐదేళ్ల పాటు ఈపీఎఫ్ తిరిగి చెల్లిస్తున్నట్లు వివరించింది. ఎంఎస్ఎంఈల విస్తరణ, స్టార్టప్‌ల కోసం వెంచర్ క్యాపిటల్ ఫండ్ ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. తెలంగాణ స్టార్టప్ నుంచి ఉత్పత్తిలోకి వచ్చే వరకు సహకారం అందిస్తుందని తెలిపింది.

సూక్ష్మ, చిన్న తరహా వ్యాపారుల కోసం క్రెడిట్ గ్యారంటీ ఫండ్ ట్రస్ట్ నుంచి దేశంలో సగటున 9 లక్షల వరకు ఒక్కొక్క యూనిట్‌కు అందుతోందని టాస్క్‌ఫోర్స్ కమిటీ తెలిపింది. ఆ జాతీయ సగటుకు సమానంగా రాష్ట్రంలోనూ ఉండాలని వివరించింది. తమిళనాడులో మాదిరే ఎంఎస్ఎంఈ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బ్యూరో ఏర్పాటు చేయాలని సూచించింది.

జిల్లా పరిశ్రమల కేంద్రాలు, పరిశ్రమల సంఘాలు, ఎన్జీవోల భాగస్వామ్యంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యమ్ పోర్టల్‌లో ఎంఎస్ఎంఈలను నమోదు చేయించాలని కమిటీ నివేదికలో పేర్కొంది. ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ద్వారా ఎగుమతులపై దృష్టి సారించాలని సూచించింది.

## వికసిత్ భారత్ 2047లో ఏపీది కీలక పాత్ర

### అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్తున్న ఆంధ్రప్రదేశ్..
### స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ 2047 లక్ష్యాల వైపు సాగుతున్న ఏపీ..
### ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు నేతృత్వం ఏపీ అభివృద్ధికి కీలకం..
### వికసిత్ భారత్ 2047లో ఏపీది కీలక పాత్ర: డిప్యూటీ సీఎం పవన్



అమరావతి, పలనాడు జ్యోతి : అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేగంగా దూసుకెళ్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. స్వర్ణాంధ్ర 2047, వికసిత్ భారత్ 2047 లక్ష్యాల సాధన దిశగా రాష్ట్రం శక్తివంతమైన అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. ఈ మార్గదర్శక ప్రస్థానానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వమే ప్రధాన శక్తిగా మారిందన్నారు. ఇక, కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాల మధ్య పరస్పర సహకారంతో రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధికి బలమైన భవిష్యత్ రూపుదిద్దుకుంటోందని పవన్ స్పష్టం చేశారు.

అయితే, వికసిత్ భారత్ 2047లో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించనుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. స్వర్ణాంధ్ర లక్ష్యమే గమ్యంగా రాష్ట్రం ప్రతి రంగంలో శక్తివంతంగా ముందుకు కొనసాగుతుందని పేర్కొన్నారు. సింగపూర్- ఆంధ్రప్రదేశ్ మధ్య అనుబంధం గత దశాబ్దకాలంగా బలంగా కొనసాగుతోందని గుర్తు చేశారు. ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆర్థిక, సాంకేతిక, శ్రామిక రంగాల్లో కొత్త అవకాశాలను అన్వేషించి, రాష్ట్రానికి గ్లోబల్ సహకారం అందించేందుకు తాను మరింత కట్టుబడి ఉన్నట్టు చెప్పారు. సింగపూర్ నేతలకు ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో సంబంధాలు మరింత బలపడాలనే డిప్యూటీ సీఎం పవన్ ఆకాంక్షించారు.

## పేర్ని నాని బెయిల్ పిటీషన్ 22కి వాయిదా



అమరావతి :పలనాడు జ్యోతి: వైసిపి కార్యకర్తల సమావేశంలో తెలుగుదేశం, జనసేన కార్యకర్తల పట్ల వైసిపి నేత, మాజీ మంత్రి పేర్ని నాని అనుచిత వ్యాఖ్యలతో ప్రసంగించారంటూ మచిలీపట్నం టిడిపి పట్టణ అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి ఫిర్యాదుతో పామర్రు పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో ఆయనకు హైకోర్టు వెసులుబాటు లభించలేదు. పోలీసులు అరెస్ట్ చేయకుండా రక్షణ కల్పించాలన్న ఆయన తరఫు న్యాయవాది అభ్యర్థనకు అనుగుణంగా ఉత్తర్వుల జారీకి కోర్టు నిరాకరించింది. కేసు వివరాలు సమర్పించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
శనివారం.19.07.2025

# 10,500 టన్నుల బరువు, 120 మీటర్ల పొడవు – 'ఐఎన్ఎస్ నిస్తార్' యుద్ధనౌక జాతికి అంకితం

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : ఆపదలో చిక్కుకునే జలాంతర్గాములను రక్షించడానికి ఆధునిక పరిజ్ఞానంతో నిర్మించిన 'ఐఎన్ఎస్ నిస్తార్' నౌకను విశాఖపట్నంలో కేంద్రమంత్రి సంజయ్ సేథ్ జాతికి అంకితం చేశారు. ప్రత్యేక డైవింగ్ టీమ్, బహుళపక్ష వినియోగ డెక్‌లు, హెలికాప్టర్ కలిగి ఉండటం ఈ ఐఎన్ఎస్ నిస్తార్ ప్రత్యేకతలు. హిందుస్థాన్ షిప్ యార్డులో నిర్మించిన ఈ నౌక 10,500 టన్నుల బరువు, 120 మీటర్ల పొడవు ఉంటుంది. దీని తయారీకి 80 శాతానికిపైగా స్వదేశీ పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. పూర్తి రిమోట్ ఆధారంగా పని చేసే వెసల్ అని నేవీ వర్గాలు తెలిపాయి. తూర్పు నౌకాదళ ముఖ్య కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారత నేవీ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి తదితరులు హాజరయ్యారు.

అత్యవసర సేవలను అందించేందుకు : దేశ రక్షణలో వేగవంతంగా చురుకైన పాత్ర పోషిస్తున్న ఇండియన్ నేవీకి సహాయపడేలా, అత్యవసర సేవలను అందించేందుకు 'హిందుస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్' రెండు ముఖ్యమైన నౌకలను నిర్మించింది. వీటిలో రెండు డైవింగ్ సపోర్టు వెసల్స్ 'ఐఎన్ఎస్ నిస్తార్, ఐఎన్ఎస్ నిపుణ్'లను ఏకకాలంలోనే జలప్రవేశం చేయించి సంస్థ రికార్డు నెలకొల్పింది.

ఐఎన్ఎస్ ఆర్నాల జాతికి అంకితం : కొద్ది రోజుల క్రితం విశాఖ నేవల్ డాక్ యార్డ్లో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ఐఎన్ఎస్ ఆర్నాల యుద్ధనౌకను జాతికి అంకితం చేశారు. ఆపరేషన్ సిందూర్లో 40 భారత యుద్ధ నౌకలు తమకు కేటాయించిన ప్రదేశాలలో మాటు వేశాయని, శత్రు దేశానికి ఎటువంటి అవకాశం ఇవ్వకుండా పాకిస్తాన్ నేవీని కేవలం వారి తీరానికి మాత్రమే పరిమితం చేయగలిగాయని ఆయన తెలిపారు.




77 మీటర్ల పొడవు, 1490 టన్నుల బరువు : భారత నౌకాదళ అవసరాల నిమిత్తం 'జలాంతర్గామి వ్యతిరేక యుద్ధనౌక' అయిన 'ఐఎన్ఎస్ అర్నాలా'ను కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ (జీఆర్ఎస్ ఈ) నిర్మించింది. ఈ తరహాలో మరో 8 నౌకల తయారీకి భారత రక్షణ వ్యూహాత్మక మండలి నిర్ణయించగా అందులో అర్నాల తొలినౌక. 77 మీటర్ల పొడవు, 1490 టన్నుల బరువు దీని ప్రత్యేకత.

ఆత్మనిర్భర్ నినాదంతో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల భాగస్వామ్యంతో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో దీనిని నిర్మించారు. శత్రుదేశాల జలాంతర్గాములను గుర్తించి తీర భద్రతను కాపాడుతుంది. హిందూ మహా సముద్ర (ఐవోఆర్) ప్రాంతంలో భద్రత పరంగా దీని సేవలు ఉపయోగపడనున్నాయి. ఉపరితల నిఘా, శోధన, సహాయ చర్యలకు దోహదపడనుంది. మహారాష్ట్రలోని ప్రసిద్ధ కోట పేరు ఈ నౌకకు పెట్టారు.

# టిడిపికి అశోక్ గజపతి రాజు రాజీనామా

విశాఖపట్నం, పలనాడు జ్యోతి : గోవా గవర్నర్‌గా అశోక్ గజపతిరాజు నియమితులైన నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి, పోలిట్ బ్యూరో సభ్యత్వానికి ఆయన రాజీనామా చేశారు. అనంతరం అధికారికంగా టీడీపీ హై కమాండ్‌కి ఈ లేఖను పంపించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు భావోద్వేగానికి గురయ్యారు. పార్టీని వీడుతున్నందుకు బాధగా ఉందని, ఇన్నేళ్లు పార్టీలో ఉన్నానని ఉద్ఘాటించారు. పార్టీతో, నేతలతో ఉన్న మధుర క్షణాలని ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. చంద్రబాబు అన్ని విధాలుగా తనకు న్యాయం చేశారని చెప్పుకొచ్చారు. పసుపు శుభసూచకమని, పసుపుని నమ్ముకున్న వారు ఎవరైనా బాగుంటారని తెలిపారు. తాను ఇన్నేళ్లు ఇలా ఉన్నానంటే కారణం




ఈ భగవంతుడేనని అశోక్ గజపతిరాజు పేర్కొన్నారు. కాగా, సింహాచలం అప్పన్న స్వామిని కుటుంబ సమేతంగా ఆయన దర్శించుకున్నారు. ఆయనకు పూర్ణకుంభంతో అర్చక స్వాములు, ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయం వద్ద అశోక్ గజపతిరాజును శాలువాతో మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీకి అశోక్ గజపతిరాజు ఎంతగానో సేవలు అందించారని నేతలు కొనియాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని నేతలు ప్రశంసల వర్షం కురిపించారు.

# 8 సమావేశాల్లో 109 ప్రాజెక్టులకు ఆమోదం – 5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు

అమరావతి, పలనాడు జ్యోతి : రాష్ట్రంలో 39,000 కోట్లకుపైగా పెట్టుబడులు పెట్టే 22 ప్రాజెక్టుల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. వీటి ద్వారా 30,899 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. రాష్ట్రంలో ఏర్పాటవుతున్న పారిశ్రామిక ప్రాజెక్టుల చుట్టూ సంబంధిత ఎకో సిస్టం వచ్చేలా చూడాలని సీఎం ఆదేశించారు. దీని ద్వారా ఆయా ప్రాజెక్టులతో పాటు స్థానికులు, అనుబంధ సంస్థలకూ లబ్ధి కలుగుతుందని స్పష్టం చేశారు.

ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 8వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఇందులో ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన, పర్యాటక రంగాలకు సంబంధించిన 39,000 కోట్లకుపైగా విలువైన పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. పరిశ్రమలు– వాణిజ్య రంగానికి చెందిన 11 ప్రాజెక్టులు, ఇంధన రంగంలో 7, పర్యాటక రంగంలో 3, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో ఒక్కోటి చొప్పున మొత్తం 22 ప్రాజెక్టుల ద్వారా 30,899 మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం తెలిపింది.

మొత్తం 109 ప్రాజెక్టులకు ఆమోదం: కూటమి ప్రభుత్వంలో ఇప్పటి వరకు జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో పారిశ్రామిక రంగానికి చెందిన 46 ప్రాజెక్టులు, ఇంధన రంగానికి చెందిన 41 ప్రాజెక్టులు, పర్యాటక రంగంలో 11, ఐటీలో 7, ఫుడ్ ప్రాసెసింగ్ 4 పరిశ్రమలకు కలిపి మొత్తం 109 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా 5,74,238 కోట్ల విలువైన పెట్టుబడులు వచ్చాయి. 5,05,968 మందికి ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి.

తాజాగా ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన ప్రాజెక్టుల్లో కర్నూలు జిల్లాలో అగస్త్య ఎనర్జీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ సంస్థ 6,933 కోట్లు, కడప జిల్లాలో JSW ఏపీ స్టీల్ ప్లాంట్ సంస్థ 2 దశల్లో 4,500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో రెన్యూ వ్యోమన్ పవర్ లిమిటెడ్ సంస్థ 1,800 కోట్లు, రెన్యూ విక్రమ్ శక్తి ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 3,600 కోట్లు పెట్టుబడి పెట్టనున్నాయి. కడప జిల్లాలో JSW నియో ఎనర్జీ సంస్థ 2,000 కోట్లు, నంద్యాల జిల్లాలో RVR ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పంప్డ్ స్టోరేజి పవర్ ప్రాజెక్టు కింద 4,708 కోట్ల పెట్టుబడి పెట్టనున్నాయి.



అనకాపల్లి జిల్లాలో రెన్యూ ఫోటో వోల్టాయిక్ ప్రైవేట్ లిమిటెడ్ 3,700 కోట్లతో పరిశ్రమ ఏర్పాటుచేయనుండగా, లారస్ ల్యాబ్స్ సంస్థ అనకాపల్లి జిల్లా రాంబిల్లి వద్ద 5,630 కోట్లతో పరిశ్రమ నెలకొల్పనుంది. విశాఖ, విజయవాడలలో లులూ షాపింగ్ మాల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ 1,222 కోట్లతో మాల్స్ ఏర్పాటుచేయనుండగా, చిత్తూరు జిల్లా కుప్పంలో ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ వెయ్యి కోట్ల పెట్టుబడితో డైరీ యూనిట్ నెలకొల్పనుంది. ఈ పరిశ్రమల స్థాపనతో ఆయా ప్రాంతాల్లో వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి.

పారిశ్రామిక ప్రాజెక్టులకు సమీపంలో రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు లాంటి మౌలిక సదుపాయాలతోపాటు ఎకనామిక్ యాక్టివిటీ పెరిగేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. భూములు ఇచ్చిన రైతులు, స్థానికులకు ప్రయోజనం కలిగితేనే వారు సంతోషంగా భూములు ఇవ్వగలుగుతారని సీఎం అభిప్రాయపడ్డారు. భూములు కేటాయించిన కంపెనీలు నిర్దేశిత గడువులోగా తమ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టుల విషయంలోనూ సమీకృత ప్రణాళికల్ని అమలు చేయాలని ఆదేశించారు.

కేవలం నిర్దేశిత ప్రాజెక్టుకు మాత్రమే పరిమితం కాకుండా అనుబంధంగా కార్యకలాపాలకు అవకాశం కల్పించాలని సూచించారు. ప్రత్యేకించి సర్వీసు సెక్టార్ వచ్చేలా ప్రాజెక్టులను ఇంటిగ్రేట్ చేయాలని స్పష్టం చేశారు. PPP విధానంలో చేపట్టే పర్యాటక ప్రాజెక్టుల కోసం ప్రభుత్వ భూములను సేకరించి సిద్ధం చేసుకోవాలన్నారు. శ్రీశైలంలో దేవాలయంతోపాటు భారీ నీటి ప్రాజెక్టు కూడా ఉందని ఎక్కువ మంది పర్యాటకులను ఆకట్టుకునేందుకు ఆస్కారం ఉండేలా సమీకృత పర్యాటక ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలన్నారు.

ఎంప్లాయిమెంట్ పోర్టల్: శ్రీశైలం రహదారి విస్తరణపైనా దృష్టి పెట్టాలని చంద్రబాబు సూచించారు. హాస్పిటాలిటీ సెక్టార్లో కేవలం హోటల్ గదులకు మాత్రమే పరిమితం కాకుండా అనుబంధ వినోద కార్యకలాపాలు, సర్వీసులకు సంబంధించిన ప్రాజెక్టులు వచ్చేలా చూడాలని సీఎం అన్నారు. మరో వైపు ఎంత మందికి ఉద్యోగాలను కల్పించావో తెలిసేలా ఎంప్లాయిమెంట్ పోర్టల్ రూపొందించాలని ఆదేశించారు.

# పవన్ బిగ్ డెసిషన్..త్వరలో ఇంటింటికీ జనసేన

అమరావతి, పలనాడు జ్యోతి : ఏపీ రాజకీయాల్లో కీలక సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. డిప్యూటీ సీఎం పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. చాలా రోజుల తరువాత పార్టీ పైన పవన్ ఫోకస్ చేసారు. ఎన్నికల్లో 21 స్థానాలు గెలిచిన తరువాత పార్టీ ప్లీనరీ మినహా కీలక సమావేశాలు జరగలేదు. ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు పూర్తి కావటంతో క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై సర్వే నివేదికలు తెప్పించుకున్నారు. పరిస్థితి అర్దం చేసుకున్నారు. దీంతో, ఒక నిర్ణయానికి పవన్ వచ్చారు. అందులో భాగంగా కొత్త కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. ఈ నిర్ణయం ఇప్పుడు కూటమి లో కీలక మలుపుగా మారనుంది.

పవన్ నిర్ణయంతో

డిప్యూటీ సీఎం పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 2024 ఎన్నికల్లో కూటమిలో భాగస్వామిగా 21 సీట్లకే జనసేన పరిమితం అయింది. పోటీ చేసిన రెండు ఎంపీ, 21 అసెంబ్లీ స్థానాల్లోనూ పార్టీ విజయం సాధించింది. పవన్ తో సహా మరో ఇద్దరు మంత్రులు అయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయి 13 నెలలు పూర్తయింది. మరి కొద్ది నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికల దిశగా కసరత్తు జరుగుతోంది. అటు బీజేపీ ఏపీ కేంద్రంగా తమ బలం పెంచుకునే వ్యూహాలను అమలు చేస్తోంది. టీడీపీ ఇప్పటికే ఏడాది పాలన లో తమ సక్సెస్ వివరిస్తూ తొలి అడుగు పేరుతో తమ పార్టీ నేతల ను ప్రతీ ఇంటికి పంపిస్తోంది. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన దూరంగా ఉంటున్నాయి. మరో 15 ఏళ్లు కూటమి కొనసాగుతుందని చెబుతున్న పవన్ ఇప్పుడు ఆసక్తి కర అడుగులు వేస్తున్నారు.

ఇంటింటికీ జనసేన

పవన్ ప్రస్తుతం చేతిలో ఉన్న సినిమాలను పూర్తి చేసుకొని.. ఇక పూర్తిగా పార్టీ కోసమే సమయం కేటాయించాలని నిర్ణయించారు. ఎన్నికలు పూర్తయిన తరువాత పవన్ పార్టీ కోసం అంతగా సమ యం కేటాయించలేదు. క్షేత్ర స్థాయిలో ఏడాది పాలన.. తన పార్టీ ఎమ్మెల్యేల పని తీరు.. ప్రజా భిప్రాయం పైన పవన్ సర్వే నివేదికలు తెప్పించుకున్నట్లు సమాచారం. అదే సమయంలో కూటమి పార్టీల సమన్వయం పైన ఆరా తీసారు. వీటిని పరిగణలోకి తీసుకున్న పవన్ ఇక ఇప్పటి నుంచే పార్టీ బలోపేతం కోసం చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. సెప్టెంబర్ నుంచి పూర్తిగా పార్టీపై దృష్టి సారించాలని పవన్ డిసైడ్ అయ్యారు. కూటమిలో కొనసాగుతూనే తమ పార్టీ బలం పెంచుకోవటం పైన వ్యూహాలు సిద్దం చేస్తున్నారు.



భవిష్యత్ లెక్కలు

రాజకీయంగా భవిష్యత్ లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నా.. తన బలం నిరూపించుకునే విధంగా పవన్ ఆలోచన చేస్తున్నారు. అందులో భాగంగా ప్రస్తుతం గెలిచిన 21 నియోజకవర్గాలతో పాటు మరో 60 నియోజకవర్గాల్లో సర్వే చేయించిన పవన్.. వాటిల్లో 45 స్థానాల్లో బలం ఉన్నట్లు గా గుర్తించినట్లు సమాచారం. దీంతో, త్వరలోనే జిల్లాల వారీగా పార్టీ అధ్యక్షుల నియామకంతో పాటు గా క్షేత్ర స్థాయిలో మరింత బలం పెంచుకునేలా కొత్త కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. ఇక, జనసేన ప్రతీ ఇంటికి వెళ్లేలా షెడ్యూల్ ఖరారు చేయనున్నారు. ఇప్పుడు కూటమిలో పవన్ తీసుకున్న ఈ నిర్ణయం రాజకీయంగా ఆసక్తి కరంగా మారుతోంది.

# భట్టి, ఉత్తమ్, పొంగులేటి ఫోన్ల ట్యాపింగ్ : రేవంత్ పై కేటీఆర్ ఆరోపణలు

**భట్టి, ఉత్తమ్, పొంగులేటి ఫోన్ల ట్యాపింగ్**
**సీటుకు ఎసరు భయంతో రేవంత్ చర్య**
**ఖమ్మం ప్రెస్ మీట్ కెటిఆర్ ఆరోపణలు**
**ఫోన్ ట్యాపింగ్ నిజమా కాదా చెప్పాలంటూ నిలదీత**
**త్వరలోనే అన్ని అధారాలు బయటపెడతానని వెల్లడి**

ఖమ్మం,పలనాడు జ్యోతి : ముఖ్యమంత్రి సీటుకు ఎసరు పెడుతున్నారనే భయంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ఉత్తమ్ కుమార్ రెడ్డి ల ఫోన్లు రేవంత్ రెడ్డి ట్యాప్ చేయిస్తున్నారని ఆరోపించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మంలో నేడు మీడియాతో మాట్లాడుతూ దమ్ముంటే రేవంత్‌రెడ్డి ఈ ఫోన్ ట్యాపింగ్ లకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే ఆధారాలతో సహా అన్నీ బయటపెడతానన్నారు.

లోకేష్‌ను కలిస్తే తప్పేంటీ?..

ఏపీ మంత్రి లోకేష్‌ను కలవలేదని అంటూ.. కలిసినా తప్పేంటి? అని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు కేటీఆర్. లోకేష్‌తో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని.. లోకేష్‌ను అర్ధరాత్రి కలవాల్సిన అవసరం తనకు లేదన్నారు. అవసరమైతే పగటి వేళలోనే లోకేష్ ను కలుస్తానని తేల్చి చెప్పారు. ముఖ్యమంత్రికి రేవంత్ పిరికి సన్నాసాని, చర్చకు రమ్మంటే పారిపోతున్నారని ఫైరయ్యారు. రేవంత్‌రెడ్డి మానసిక రుగ్మతతో బాధపడుతున్నారని చిట్‌చాట్‌లో చిల్లర మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్‌లా తాను దొంగను కాదని.. సంచులు మోయలేదని సెటైరికల్ పంచ్ వేశారు. రేవంత్ ను ఎర్రగడ్డకు పంపే సమయం వచ్చేసిందన్నారు.

నాపై ఆరోపణలు ఎన్నో.

"దుబాయ్లో ఎవరో చనిపోతే నాకేం సంబంధం అని అన్నారు కెటిఆర్. దురలవాట్లకు ప్రజలు దూరంగా ఉండాలని భావించే తాను జీవితంలో ఏనాడూ సిగరెట్ కూడా తాగలేదన్నారు. అయినప్పటికీ తనకు డ్రగ్స్ అలవాట్లుఉన్నట్లు ప్రచారం చేస్తున్నారని అన్నారు.తన విషయంలో ఓసారి డ్రగ్స్ అంటారు, ఓ సారి కార్ రేసింగ్ అంటున్నారు.



రేవంత్రెడ్డి వల్ల యూట్యూబర్లకు మినహా ఎవరికీ లాభం చేకూరలేదని తేల్చేశారు కెటిఆర్ .

సీఎం రేవంత్రెడ్డి నాపై ఎన్నో ఆరోపణలు చేశారు. తాను ఏం చేసినా.. బాజాప్త చేస్తా నన్నారు. . డైవర్షన్ పాలిటిక్స్ తప్ప.. రేవంత్రెడ్డి 20 నెలల్లో చేసింది శూన్యమని మండిపడ్డారు.. గాసిప్ల మాయలో పడి.. ఆరు గ్యారంటీలను మర్చిపోదామా? అని ప్రశ్నించారు.

బనకచర్ల పై మరో ఉద్యమం ..

బనకచర్ల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయారన్నారు. దిల్లీ భేటీ అజెండాలో బనకచర్ల అంశమే లేదన్నారనని, కానీ అది వాస్తవం కాదని కేంద్రమే తేటతెల్లం చేసిందని పేర్కొన్నారు.. బనకచర్లపై చంద్రబాబును కలవబోనని చెప్పి.. ఢిల్లీలో కలిసి దొరికారన్నారు. గోదావరి జలాలను చంద్రబాబుకు అప్పజెప్పి తెలంగాణకు ద్రోహం చేశారని మండిపడ్డారు. ఢిల్లీలో దొరికిన దొంగ అటెన్షన్ డైవర్షన్ కోసమే పిచ్చివాగుడు వాగుతున్నదని సీఎంపై నిప్పులు చెరిగారు. రేవంత్‌రెడ్డి తప్పు చేస్తే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

# చంద్రబాబూ మా ప్రాజెక్టులను అడ్డుకోకండి : సీఎం రేవంత్‌రెడ్డి

పాలమూరు,పలనాడు జ్యోతి : పాలమూరు జిల్లా ప్రజలు కేసీఆర్కు అన్నం పెడితే. ఆయన మాత్రం ఇక్కడి ప్రజలకు సున్నం పెట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. నాగర్ కర్నూలు జిల్లా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొల్లాపూర్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా పెంట్లవల్లి మండలం జటప్రోలు మదన గోపాలస్వామి ఆలయం సందర్శించిన సీఎం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేసిన తరువాత స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం జటప్రోలులోనే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే ఎక్కువ ద్రోహం : శ్రీశైలం నిర్మాణంలో పాలమూరు బిడ్డలు నిర్వాసితులుగా మారారని రేవంత్ రెడ్డి వాపోయారు. జీవో 98 ప్రకారం ముంపునకు గురైన పేదలను ఆదుకోలేదని, పాలమూరు సమస్యలు పరిష్కరించి ఉంటే ఇక్కడి వారంతా వలస వెళ్లే పరిస్థితే వచ్చే పరిస్థితి వచ్చేది కాదన్నారు. కేసీఆర్



నిర్లక్ష్యానికి పాలమూరు జిల్లా ఎడారిగా మారి లక్షలాదిగా వలసపోయారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టకుండా అన్యాయం చేశారని సీఎం మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయం కంటే, కేసీఆర్ హయాంలోనే ఎక్కువ ద్రోహం జరిగిందని ముఖ్యమంత్రి ఆరోపించారు.

డిసెంబర్ 9లోగా భూసేకరణ : జిల్లాకు మరో రూ.20 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే 20 లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చేవన్నారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కోసమే రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారని, కానీ అది మూడేళ్లలోనే కూలేశ్వరమైందని ఎద్దేవా చేశారు. జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని సభలో ప్రకటించిన రేవంత్ రెడ్డి, డిసెంబర్ 9లోగా సాగునీటి ప్రాజెక్టులకు భూసేకరణ చేపడతామన్నారు. నిర్వాసితులకు గత ప్రభుత్వాల తరహాలో మొండిచేయి చూపకుండా పరిహారం ఇచ్చి రెండేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సభలో హామీ ఇచ్చారు.

అలాగే అత్యంత వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి అండగా ఉంటామని, ఆ దిశగా అవసరమైన సహాయ కార్యక్రమాలు చేపడతామని రేవంత్ రెడ్డి స్థానికులకు హామీ ఇచ్చారు. కొల్లాపూర్ అభివృద్ధిపై మంత్రి దామోదర రాజనర్సింహాతో సమీక్షించాక చర్యలు తీసుకుంటామన్నారు.

# పోలవరం ప్రాజెక్టు సహా అన్నింటిపైన జగన్ విషం చిమ్ముతున్నారు : మంత్రి సంచలన వ్యాఖ్యలు..

విశాఖపట్నం : ఏపీలో బాధ్యతారహితమైన ప్రతిపక్షం ఉండటం ప్రజలు చేసుకున్న దురదృష్టమని మంత్రి పార్థసారథి అన్నారు. విశాఖ పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు సహా అన్నింటిపైన జగన్ విషం చిమ్ముతున్నారని విమర్శించారు. పోలవరంపై అబద్ధాలను ప్రచారం చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం జరుగుతోందని వెల్లడించారు. డయా ఫ్రా వాల్‌ను ధ్వంసం చేసి పోలవరం ప్రాజెక్టు చుట్టూ గందరగోళం సృష్టించడం కోసం ప్రణాళిక బద్ధంగా ప్రయత్నం జరుగుతోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. బాధ్యత కలిగిన నాయకుడు విద్వేషాలు రెచ్చ గొట్టి లబ్ధి పొందాలనేది దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్నారని ఆరోపించారు. సినిమాలతో పోల్చి ప్రజా జీవితాలను గురించి మాట్లాడటం దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు.. "రప్పా రప్పా అని సినిమాలో ఉంటే దానిని అమలు చేస్తామని చెప్పడం మీ సంస్కృతికి నిదర్శనం.. అధికారులు, పోలీసులు పనిచేయకుండా డీ మొరలైజ్ చేయడం ద్వారా లబ్ధి పొందే ప్రయత్నం జరుగుతోంది. ఒక మీడియా సంస్థ నడుపుతున్న కుటుంబం నుంచి వచ్చిన జగన్.. మీడియాను టిష్యూ పేపర్ తో పోల్చడం చూస్తే వ్యవస్థలపై ఆయనకు ఉన్న గౌరవం ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు..

# అయోమయంలో సచివాలయ మహిళా పోలీసులు

అమరావతి :పలనాడు జ్యోతి: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళా పోలీసుల పరిస్థితి అయోమయంగా మారింది. వీరు పోలీస్ శాఖ నియంత్రణలోకి వస్తారా లేక మహిళా శిశుసంక్షేమశాఖ నియంత్రణలోకి వస్తారా అనే విషయాన్ని ప్రభుత్వం ఇంతవరకు స్పష్టం చేయకపోవడమే దీనికి కారణం. మహిళా పోలీసుల రిక్రూట్ సమయంలో మహిళా శిశు సంక్షేమానికి సంబంధించిన బాధ్యతలు నిర్వహించా లని పేర్కొని, ఆచరణలో పోలీస్ విధులకు తమని కేటాయించే విధంగా ప్రభుత్వం వ్యవహరించనుందని వస్తున్న వార్తలు తమను ఆందోళనకు గురిచేస్తున్నాయని మ హిళా పోలీసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డు వేయండి మహా ప్రభో-కాంగ్రెస్



నెల్లూరు ( పలనాడు జ్యోతి )జూలై 18 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం లో ఇందిరమ్మ అభయ హస్తం-ఇంటింటికి కాంగ్రెస్ లో భాగంగా సంగం మండలం జెండా దిబ్బ గ్రామంలో అస్తవ్యస్తంగా గుంతల మయమైన రోడ్డు వెంటనే వేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కే సంజయ్ కుమార్ తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ చేవూరు శ్రీధర్ రెడ్డి సూచన మేరకు పర్యటన జరిగిందని,గుంటల రోడ్డు వలన గర్భిణీ స్త్రీలు స్కూల్ పిల్లలు వృద్దులు మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, హాస్పిటల్ కి వెళ్ళాలన్నా ప్రాణాన్ని అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుందని గ్రామస్తులు వాపోయినట్లు సంజయ్ తెలిపారు. గ్రామంలో పర్యటిస్తూ 15 ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ హయాంలో వేసిన రోడ్లు తప్ప ఇప్పటివరకు ఎవరు పట్టించుకోలేదని, ఎక్కడికి అక్కడ డ్రైనేజీలు దోమల బెడద తో ప్రజలు అల్లాడుతున్నారని రూరల్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు ఎస్ నరేష్ తెలిపారు. మైనారిటీలు, బీసీలు ఎక్కువగా కలిగిన ఈ గ్రామంలో వితంతువులు , పెన్షన్లు లేక గుడిసెల్లోనే కాలం వెళ్ళబుచ్చుచున్నారని అన్నారు కార్యక్రమంలో సామాజికవేత్త అడ్వకేట్ సుధాకర్ రెడ్డి, షేక్ బాబు సుభాని, గౌస్ పాల్గొన్నారు

## ఐఐటీ విద్యార్థి వెంకటరాజును సత్కరించిన కాపు అభ్యుదయ సంఘము.



ఆలమూరు పలనాడు జ్యోతి జూలై 18. జేఈఈ ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ముంబైలో ఐఐటీ కళాశాలలో సీటు సాధించిన మండలంలోని సంధిపూడి గ్రామానికి చెందిన విద్యార్థి తోట మోహన్ నాగ వీర వెంకటరాజును గురువారం మండపేటలోని కాపు అభ్యుదయ సంఘం ఘనంగా సత్కరించింది. సంఘం ప్రెసిడెంట్ జిన్నూరి సాయిబాబు,వర్రే సత్యనారాయణ,యాళ్ల శ్రీను,మెండు బాపిరాజు,ఈలి తాతజీ,దూలం నాగు మొదలైన వారి ఆధ్వర్యంలో విద్యార్థిని సాలువాలు,పూలమాలలతో ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తోట రాజు జేఈఈ అడ్వాన్స్ లో ర్యాంక్ సాధించి ఐఐటీ సీటును బొంబాయిలో సాధించడం తమకు గర్వంగా ఉందని, ఇదే పట్టుదలతో ముందుకు వెళ్లి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహిస్తూ, గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తూ సమాజానికి ఉపయోగపడాలని కోరారు. అలాగే రాబోయే కాలంలో చదువుకి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా మా కాపు సంగం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థి చదువుకి ఉపయోగించాలని కొంత నగధు బహుమతిని అందజేశారు. ఈ మేరకు తన కుమారున్ని అభినందించి చదువుకి అండగా ఉండటానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన మండపేట కాపు అభ్యుదయ సంఘానికి ఆ విద్యార్ది తండ్రి తోట వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

## జడ్పీ జనరల్ బాడీ మీటింగ్ లో పాల్గొన్న కొండ్రెడ్డి



నెల్లూరు ( పలనాడుజ్యోతి) జూలై 18 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు లో ఉన్న జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశానికి జడ్పీ జనరల్ బాడీ మీటింగ్ నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు

## రాపూరు ఏఎంసీ చైర్మన్ గా ఆవుల వాణి



నెల్లూరు పలనాడు జ్యోతి నెల్లూరు జిల్లా రాపూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ గా ఆవుల వాణి నియామకం ఆవుల వాణి సైదాపురం మండలానికి చెందిన బీసీ యాదవ సామాజికవర్గానికి చెందిన మహిళ వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆశీస్సులతో తనకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కిందని ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపిన ఆవుల వాణి యాదవ్

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని ఢిల్లీలో ఏపీ డివైఎఫ్ఐ ధర్నా

ఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇవ్వకుండా, విభజన హామీలు అమలు జరపకుండా తెలుగు ప్రజలకు తీరని ద్రోహం చేసిన బిజెపి కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు ఏకంగా తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉన్న విశాఖ ఉక్కును నష్టాల పేరుతో ప్రైవేటీకరణ చేసేందుకు జరిగే కుట్రలను తిప్పికొట్టాలని పార్లమెంట్ సభ్యుడు, డివైఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు ఎ ఎ రహీం హెచ్చరించారు. శుక్రవారం డివైఎఫ్ఐ ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నాలో పార్లమెంట్ సభ్యులు, డివైఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షులు ఎఎ రహీం, వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి బి. వెంకట్, ఐద్వా అఖిల భారత కోశాధికారి ఎస్. పుణ్యవతి, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్నలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో నిరుద్యోగం నిరుద్యోగం రోజు రోజుకు పెరుగుతోందని దానికి గత పది సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణం అని వారు విమర్శించారు

# వాడపల్లిలో యుద్ధ ప్రాతిపదికన సౌకర్యాల మెరుగుదల



కొత్తపేట పలనాడు జ్యోతి ఇంచార్జ్ / ఆలమూరు జూలై 18. కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ఉభయ తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి తరలివస్తున్న భక్తుల సౌకర్యాల మెరుగుదలకై యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ఆలయంలో నూతన క్యూ లైన్ల ఏర్పాటు, మెడికల్ క్యాంపులు పెంపు, లడ్డు కౌంటర్లు తదితర ఏర్పాట్లను దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, అడిషనల్ డీ ఎం హెచ్ ఓ సుమలత, ఎమ్మార్వో రాజేశ్వరరావు, ఎంపీడీవో కె ఎస్ ఎస్ వెంకటరామన్ తదితరులు పరిశీలించారు. మెడికల్ క్యాంప్ల అంశంలో అడిషనల్ డి ఎం హెచ్ ఓ సుమలతకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు పలు సూచనలు చేశారు. శనివారం వాడపల్లి తరలివచ్చే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఈ సందర్భంగా తెలిపారు.

## ఆలమూరు రెవెన్యూ ప్రాంగణంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు.



ఆలమూరు పలనాడు జ్యోతి జూలై 18. ఆలమూరు రెవెన్యూ కార్యాలయాల ప్రాంగణంలో సీసీ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 17 లక్షలతో రెవెన్యూ ప్రాంగణంలో మూడు విభాగాలుగా రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి కొబ్బరికాయ కొట్టారు. రహదారుల అభివృద్ధి ద్వారా గత కొన్నేళ్లుగా రెవెన్యూ ప్రాంగణాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుల తల్లి ఇచ్చిన సంస్కారం అభివృద్ధికి సోపానం

### పాఠశాలలో గురువులకు కుర్చీలు బహూకరించిన పందిళ్ళ కొండలరావు యాదవ్



సింగరాయకొండ,( పలనాడు జ్యోతి), జూలై 18 తొలి సంస్కార కేంద్రం విద్యాలయం లో గురువులు ఇచ్చిన సంస్కారం, విద్యా బుద్ధులు అభివృద్ధి కి దోహద పడిందని అలాంటి విద్యాలయాలలో గురువులకు వసతులు కల్పించడం పూర్వజన్మ సుకృతం అని నందనవనం గ్రామానికి చెందిన బిల్డర్ పందిళ్ల కొండల రావు యాదవ్ అన్నారు. శుక్రవారం ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోద్యాయురాలు సి హెచ్ పద్మజ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బిల్డర్ కొండల రావు మాట్లాడుతూ గ్రామం లో ఉన్న పాఠశాల విద్యార్థులకు దేవాలయం వంటిదని చదువుతో పాటు సంస్కారం, నైతిక విలువలు, సత్ప్రవర్తన గురువుల నుండి పొందాలని జీవితాన్ని చక్కదిద్దుకోవాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మజ మాట్లాడుతూ ప్రభుత్వం తోపాటు గ్రామస్తులు ఆయా. గ్రామాలలోని విద్యాలయాల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి, వసతుల కల్పనకి కొండల రావు ని ఆదర్శంగా తీసుకుని సహరించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల గురువులకు కుర్చీలు బహూకరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కార్యదర్శి ఎస్ సూర్య నారాయణ, పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో కార్మికుడు దుర్మరణం

సామర్లకోట : పలనాడు జ్యోతి: సామర్లకోట పిఠాపురం రోడ్డులో విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి చెందాడు. విద్యుత్ సరఫరా నిలిపివేసి ఉన్నప్పటికీ విద్యుత్ తీగలకు సరఫరా రావడంతో ఈ ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. ప్రమాదానికి సంభందించి వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం ఉదయం హర్ష లిమిటెడ్ కంపెనీకి సంబంధించి పిఠాపురం రోడ్డు విస్తరణ పనులలో భాగంగా విద్యుత్ లైన్ మార్పు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సామర్లకోట కి చెందిన కొందరు ప్రైవేటు కార్మికులు విద్యుత్ స్థంభం పై వున్న వైర్లను మారస్తుండగా విద్యుత్ లైన్ వైరు తెగిపడి 11కెవి వైరు పై పడడంతో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా జరిగి స్తంభంపై పనిచేస్తున్న సామర్లకోట గణేష్ కాలనీకి చెందిన నులక బేతాలు (32) కి తీవ్ర గాయాలయ్యాయనీ తోటి కార్మికులు పేర్కొన్నారు. గాయపడిన వ్యక్తిని హుటాహుటిన విద్యుత్ శాఖ సిబ్బంది, స్థానికులు సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న సమయంలో మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలంటూ బాధితు కుటుంబం ఆసుపత్రి వద్ద నిరసన చేపట్టారు. అనంతరం మృతదేహన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి సామర్లకోట సిఐ ఏ కృష్ణ భగవాన్ ధర్యాప్తు చేస్తున్నారు.

# శాకాంబరి దేవిగా పోలేరమ్మ అమ్మవారు భక్తులకు దర్శనం.





ఆలమూరు పలనాడు జ్యోతి జూలై 18.ఆషాఢమాసం పురస్కరించుకుని డా. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం పెదపళ్ళ గ్రామదేవతైన శ్రీ పోలేరమ్మ అమ్మవారికి పెదపళ్ళ గ్రామ ఆడపడుచుల ఆధ్వర్యంలో ఆషాఢ శాకాంబరీ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆషాడ మాసం శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ పోలేరమ్మ అమ్మవారు భక్తులకు శాకంబరీ దేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంతోపాటు గర్భాలయం అంతరాలయం వివిధ రకాల 150 కిలోల కూరగాయలు పండ్లతో పాటు సుగంధ పుష్పాలతో అమ్మవారి కమిటీ సౌజన్యంతో 100 మంది మహిళలు అమ్మవారిని అలంకరించారు. అమ్మవారికి కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు జోగవజ్జుల కామేశ్వర శాస్త్రి మాట్లాడుతూ ఒకప్పుడు కరువుకాటకాల సమయంలో దేవతల ఆరాధనను మన్నించిన దేవి శతాక్షితా అవతరించి జీవరాశులన్నింటికి అవసరమైన ఆహారం,కూరగాయలు, పాడి పంటలు. జీవజలాలన్నింటినీ ఆమె శరీరం నుంచి విడుదల చేసి కాపాడిందని, ప్రజలకు కావాల్సిన శాకాలను సృష్టించినందుకు ఆమెను శాకంబరిగా కొలుస్తారని అన్నారు. ఆషాడమాసంలో అమ్మవారిని శాకంబరీ దేవిగా అలంకరించడం ఆనవాయితీ అన్నారు.

## బదిలీపై వెళుతున్న సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం.





భట్టిప్రోలు పలనాడు జ్యోతి: ఉద్యోగం అందరూ చేస్తారు చేసినఉద్యోగాన్నిఅంకితభావంతో పనిచేసే వారు అరుదుగా ఉంటారు. అలా అరుదైన కోవకు చెందినవారు పలువురు ఉన్నారని జిల్లా అధ్యక్షుడు గుర్రం మురళీమోహన్ అన్నారు. పెదపులివర్రు గ్రాసచివాలయంలో పనిచేసి గ్రామప్రజల, అధికారుల మన్ననలను పొందిన ఇద్దరికీ సన్మానం ఏపీ సి పి ఎస్ సి ఏ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. జిల్లా కార్యదర్శి పోతార్లంక వెంకట శివరామకృష్ణఆధ్వర్యంలోవెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గా పనిచేసి సాధారణ బదిలీల్లో కొల్లూరు మండలం దోనేపూడి గ్రామానికి బదిలీ అయిన చింత శివరామకృష్ణ,కల్పన దంపతులకు,డిజిటల్ అసిస్టెంట్ గా పనిచేసి,రేపల్లె మండలం చాట్రగడ్డ కు బదిలీ అయిన ఉప్పాల పూర్ణచంద్రరావులను, ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ నీలా ఉషారాణి రమేష్ మరియు గ్రామస్తులు కొనకాలశ్రీనివాసరావు,నాదెండ్ల రాజన్ బాబు, పరుచూరి సురేష్ బాబు,సుంకర రామచంద్రరావు, గరికపాటి నాంచారయ్య,కర్రీ రామకోటేశ్వరరావుల సమక్షంలో సత్కరించడం జరిగినది.

## గ్రంథాలయాలతోనే విజ్ఞానాభివృద్ధి సాధ్యం. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





ఆలమూరు పలనాడు జ్యోతి జూలై 18. గ్రంథాలయాలతోనే సమాజంలో విజ్ఞానాభివృద్ధి సాధ్యమవుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. 15 ఆర్థిక సంఘం నిధులు రూ. 6 లక్షలు, గ్రామపంచాయతీ అభివృద్ధి నిధులు రూ. 4లక్షలతో మొత్తం రూ. 10 లక్షలతో ఆలమూరు శాఖా గ్రంథాలయంలో నూతనంగా నిర్మించిన పై అంతస్తు భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యే బండారు తన చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రంథాలయంలో పాఠకులకు అందుబాటులో ఉన్న పుస్తక భాండాగారాన్ని పరిశీలించారు. పుస్తకాలను పరిశీలిస్తూ కొంతసేపు ఆహ్లాదంగా గడిపారు. ఆలమూరు గ్రామం ఎందరో కవులు, రచయితలకు ఆలవాలమన్నారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పోటీ పరీక్షల పుస్తకాల గురించి గ్రంథాలయాధికారి నమశ్శివాయని ఆరా తీశారు. ఇంకా ఏమేమి కాంపిటీటివ్ పుస్తకాలు కావాలనుకుంటున్నారో పాఠకులను అడిగి తెలుసుకున్నారు. యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు.

## కంభం పాడు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న హెూం మినిస్టర్ అనిత విద్యుత్ శాఖ మినిస్టర్ గొట్టిపాటి రవి





పెద్దకూరపాడు పలనాడు జ్యోతి పల్నాడు జిల్లా పెద్దకూరపాడు మండలం కంభంపాడులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత గారు,జిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవి గారు,పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ 1.50 కోట్ల రూపాయలతో నిర్మించిన జలాలపురం రోడ్డును ప్రారంభించి, 2 కోట్లరుపాయలతో కంభంపాడు నుండి ఉంగుటూరు వరకు నిర్మించనున్న తారు రోడ్డుకు శంకుస్థాపన చేసిన హెూం మంత్రి వంగలపూడి అనిత గారు, జిల్లా ఇంచార్జి మంత్రి గొట్టిపాటి రవి గారు, పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించిన మంత్రులు. రానున్న నాలుగు సంవత్సరాల్లో కూటమి ప్రభుత్వం

అమలు చేయనున్న కార్యక్రమాలను ప్రజలకువివరించినమంత్రులు. పెదకూరపాడు నియోజకవర్గంపై ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చూపిస్తున్న శ్రద్ధను సభలో వివరించినమంత్రులు. నియోజకవర్గ అభివృద్ధికి పూర్తి స్థాయి మద్దతు ఇస్తామన్న మంత్రులు

## అక్షర ఆంధ్ర ద్వారా వంద శాతం అక్షరాస్యత

విజయనగరం : అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలో వందశాతం అక్షరాస్యతను సాధించేందుకు కృషి చేయాలని కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఉల్లాస్ లో భాగంగా చేపట్టిన అక్షరాంధ్ర ప్రత్యేక కార్యక్రమం ద్వారా దశలవారీగా జిల్లా ప్రజలందరినీ అక్షరాస్యులను చేయాలని సూచించారు. దీనిలో భాగంగా మొదటి విడత సుమారు లక్షన్నర మందిని అక్షరాస్యులను చేసేందుకు ప్రణాళికను రూపొందించాలని అన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్లో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమం అమలుకు చేస్తున్న ఏర్పాట్లపై చర్చించారు. ఉపాధిహామీ వేతనదారులు, వెలుగు, మెప్మా మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ ఆయాలు, ఆ శాఖ ద్వారా లబ్ది పొందుతున్న గర్భిణులు, బాలింతల్లో నిరక్షరాస్యులను గుర్తించి, వారిని అక్షరాస్యులను చేయాలని సూచించారు.

ఎడిటర్: రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# హెడ్ కానిస్టేబుల్ దొంగ స్వామిని పరామర్శించిన టిడిపి నేతలు.



రావులపాలెం పలనాడు జ్యోతి జూలై 18. ఇటీవల జరిగిన ఘోర ప్రమాదంలో గాయాలతో బయటపడి చికిత్స అనంతరం విశ్రాంతిలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ దొంగ స్వామిని టిడిపి నేతలు పలకరించారు.విధి నిర్వహణలో హైదరాబాద్ వెళు తూ మార్గమధ్యలో కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్సై కానిస్టేబుల్ మృతి చెందడంతో చాలా విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఇదే వాహనంలో ప్రయాణిస్తున్న దొంగ స్వామి మరో కానిస్టేబుల్ ప్రమాదం నుండి బయటపడి కోలుకుంటున్నారు. కుటుంబసభ్యులను మీ అందర్నీ కలుసుకునే అవకాశం ఆ భగవంతుడు కల్పించాడని తనకు పునర్జన్మ ప్రసాదించినట్ల అయిందని చాలా సంతోషదాయకమని దొంగ స్వామి అన్నారు.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు సత్తిబాబుతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సయ్యపరాజు రామకృష్ణంరాజు, గుబ్బల మూర్తి,బొక్క ప్రసాద్ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# కావలి ఏఎంసీ చైర్మన్ పోతుగంటి అలేఖ్యను సత్కరించిన యువ నాయకుడు గ్రంధి యానాదిశెట్టి ప్రియ శిష్యుడు కాంట్రాక్టర్ నోటి ప్రసాద్ రెడ్డి



నెల్లూరు పలనాడు జ్యోతి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ అలేఖ్యను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కావలి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమించడంతో గ్రంధి కుటుంబంతో ఒక్క దశాబ్దం పైన గురువు శిష్యులు బంధం కలిగి మరియు గ్రంధి యానాదిశెట్టితో చివరి వరకు నడిచిన నోటి ప్రసాద్ రెడ్డి కావలి ఏఎంసీ గా నియామించబడిన అలేఖ్య ను శాలువతో శుక్రవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త మాలకొండ రెడ్డి పాల్గొన్నారు

# గొట్టిపాటి హరికృష్ణ ఆధ్వర్యంలో కందుకూరు ప్రభుత్వాసుపత్రికి 60 వేలు విలువచేసే సామగ్రి అందించిన ఉన్నం నిషికల్ చౌదరి




నెల్లూరు పలనాడు జ్యోతి కందుకూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కి వచ్చే రోగుల అవసరాల నిమిత్తం గొట్టిపాటి హరికృష్ణ సూచనతో తన తండ్రి జ్ఞాపకార్థం ఉన్నం నిషికల్ చౌదరి 60,000 విలువచేసే నాలుగు వీల్ చైర్లు, రెండు స్ట్రెచర్లు,14 సెలైన్స్ స్టాండ్లతో పాటు నాలుగు బీపీ ఆపరేటర్లు విరాళంగా హాస్పిటల్ మెడికల్ సూపరిడెంట్ డాక్టర్ శకుంతలదేవికి గారికి అందించారు. ఈ సందర్భంగా దాత నిషికల్ చౌదరి మాట్లాడుతూ నా తండ్రి ఉన్నం శ్రీనివాసులు గారు ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. తన తండ్రి జ్ఞాపకార్థం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరాల నిమిత్తం ఈ వైద్య సామాగ్రిని మా అన్నయ్య గొట్టిపాటి హరికృష్ణ గారి సూచన మేరకు విరాళంగా ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరిడెంట్ శకుంతలా గారు మాట్లాడుతూ హాస్పిటల్ వచ్చే రోగుల అవసరాలు నిమిత్తం మంచి మనసుతో తన తండ్రి జ్ఞాపకార్థం విరాళం ఇచ్చిన ఉన్నం నిషికల్ చౌదరికి దానికి సహకరించిన గోట్టిపాటి హరికృష్ణ గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సూపర్డెంట్ వెంకట్ రెడ్డి గారు, నర్సింగ్ సూపర్డెంట్ వెంకట్ నరసమ్మ, హాస్పిటల్ సిబ్బంది సుజాత, రాజేష్ చిట్టిబాబు ప్రమీల చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఆటో డ్రైవర్లకు పోలీసులు అవగాహన

రావులపాలెం :పలనాడు జ్యోతి:స్థానిక సీతారామా ఆటో యూనియన్ కార్యాలయం వద్ద సిఐ టౌన్ ఎం శేఖర్ బాబు,ఎంవిఐ వి శ్రీనివాస్ ఆటో డ్రైవర్లకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్ పి డియస్పీ ఆదేశాలు మేరకు ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సిఐ శేఖర్ బాబు మాట్లాడుతూ ప్రతీ డ్రైవర్ లు మహిళా ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని,ఎటువంటి నేరాలకు పాల్పడకుండా గమ్యస్థానాలకు చేరవేయాలన్నారు. నేరచరిత్ర కలిగిన ఆటో డ్రైవర్ల కదలికలపై ప్రత్యేక బృందాలు పనిచేస్తుంటాయన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ మానుకొని ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని హెచ్చరించారు. నిబంధనలు అధిగమించి ప్రయాణికులను ఎక్కించరాదని, యూనియన్ డ్రైవర్లు అందరూ తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలన్నారు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు ఉంటే తమకు తెలియ చేయాలన్నారు.అలాగే మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి ప్రతీ వాహనం పూర్తి స్థాయి ఇన్సూరెన్స్ కలిగిఉ ండాలన్నారు. మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగతుం దన్నారు. డ్రైవర్ తప్పనిసరి రోడ్డు నిబంధనలు పాటించి వాహనాన్ని పూర్తి స్థాయి కండిషన్‌లోఉంచుకోవాలని,మితిమీరిన వేగంతో వాహనం నడుపరా దన్నారు. ఈకార్యక్రమంలోఎస్సై కెవిరమణారెడ్డి,పోలీసు సిబ్బంది నాయుడు, రాజు,యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు,సభ్యులు అధికసంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

# కేజీబీవీ స్కూలులో మౌలిక వసతులు కల్పించండి

## - కావలి జడ్పి పాఠశాల సమీపంలోని పేదలకు పట్టాలు అందజేయండి
## - జడ్పి సమావేశంలో పలు సమస్యలు లేవనెత్తిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి




నెల్లూరు పలనాడు జ్యోతి 275 మంది విద్యార్థినులు ఉన్న కావలి కేజీబీవీ స్కూలులో మౌలిక వసతులు కల్పించాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కోరారు. శుక్రవారం నెల్లూరు జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి హాజరు కాగా, శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, నెలవల విజయశ్రీ, శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా కలెక్టర్ ఆనంద్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీన హాజరయ్యారు. దివంగత మాజీ జెడ్పీ చైర్మన్ బాలచెన్నయ్య కు సంతాపంతో ప్రారంభమైన సభ రాష్ట్ర విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడమే కాకుండా, తల్లికి వందనం పథకాన్ని అద్భుతంగా అమలు చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను అభినందిస్తూ కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ప్రతిపాదించిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడంతో సభ ముగిసింది. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకానికి సంబంధించిన మండల స్థాయి వివరాలను పొందుపరచకపోవడం భావ్యం కాదన్నారు. అదేవిధంగా కావలి జడ్పీ ఉన్నత పాఠశాలకి చెందిన 9 ఎకరాల భూమిలో 2 ఎకరాల్లో 174 పేద కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ వారికి ఇంటి పట్టాలు లేవని సభ దృష్టికి తేగా, భూబదలాయింపుకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కొత్త విద్యుత్ మీటర్లు బిగించినందువల్ల కరెంట్ బిల్లులు పెరిగాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. గ్రామాల్లో సైతం త్రీ ఫేజ్ విద్యుత్ ఇస్తున్న ప్రస్తుత తరుణంలో విద్యుత్ లైన్లను పెరుగుపరచాలని సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో మోహన్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# "వాసవి సెవెన్ లయన్స్" వారి ఆధ్వర్యంలో నడింపల్లి పాఠశాల లో విద్యా ఉపకరణాల పంపిణీ



నెల్లూరు పలనాడు జ్యోతి కావలి మండలంలోని నడింపల్లి ప్రాథమిక పాఠశాలలో "వాసవి సెవెన్ లయన్స్"కావలి వారి ఆధ్వర్యంలో 35 మంది విద్యార్థులు కు పలకలు,నోటు పుస్తకాలు, బలపాలు,పెన్సిల్స్, జామెట్రీ బాక్సులు మరియు తిను బండారాలు, బిస్కెట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాదంశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులుకు అనేక సౌకర్యాలు కల్పిస్తుంది అని , అందరూ ప్రభుత్వ పాఠశాలలులో చేరాలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శానంకృష్ణ, మధుసూదన రావు, సెవెన్ లయన్స్ సభ్యులుడా.పాదర్తి నాగరాజు, పెసలపవన్, సువర్ణహోమ్ నీడ్స్ శ్రీనివాసులు,పేరూరు శంకర్,పెట్టుగాని రమేష్,రాజా సుబ్బారావు,శేగు రంగం,ఇడిముక్కల శ్రీధర్, మరియు గ్రామ టీడీపీ నాయకులు పి. వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగుల పిల్లలకు పలకలు, బలపాలు పంపిణీ



నెల్లూరు పలనాడు జ్యోతి చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం అంటూ నిరంతరం పేదవారి అవసరాలు తీర్చే దిశగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు(8341221414) వారి ఆధ్వర్యంలో ఈరోజు పన్నెం పద్మావతి (గొల్లవారిపాలెం ప్రధానోపాధ్యాయురాలు) మరియు శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యుల సహకారంతో కందుకూరు పట్టణం కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలోని పిల్లలకు పలకలు,బలపాలు, పెన్సిల్స్, బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు (ఎల్ ఐ సి ఏజెంట్)గారు మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు, పలకలు అవసరమని తెలిసి సొసైటీ గ్రూపులో పెట్టగానే వెంటనే స్పందించిన దాతలందరికి దన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఈ.సి.మెంబర్ జయవరపు కిషోర్, ప్రధానోపాధ్యాయురాలు పన్నెం పద్మావతి (గొల్లవారిపాలెం),చల్లా శైలజ(విజయనగర్ కాలనీ) గార్లు పాల్గొన్నారు

# రాష్ట్రంలో వైసీపీ అనేది ముగిసిన అధ్యాయం: చీఫ్ విప్ జీవీ

## జగన్ తిరిగి అధికారంలోకి రావడం పగటి కల: జీవీ ఆంజనేయులు
## 48 మంది లబ్ధిదారులకు రూ.85.05 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



వినుకొండ పలనాడు జ్యోతి ప్రతినిధి వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ రాష్ట్రంలో వైకాపా అనేది ముగిసిన అధ్యాయం, జగన్ రెడ్డి తిరిగి అధికారంలో రావడం పగటికల అన్నారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఒక్కసారి అవకాశం ఇచ్చి న పాపానికి భరించలేని అరాచకాలతో చెలరేగి పోయిన వైకాపా కథను ప్రజలు ఎప్పుడో ముగిం చారని, ఇప్పుడు జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తామంటూ భ్రమల్లో బెదిరింపులకు పాల్పడు తున్నారనిఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు ప్రజలపై రాక్షస పాలన నడిపించిన నాయకుడికి తిరిగి అవకాశం రావాలన్న ఆలోచనే ఆశ్చర్యంగా ఉందన్నారు. వినుకొండలోని తన కార్యాలయంలో శుక్రవారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కొందరు లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలోని 48 మంది లబ్దిదారులకు రూ. 85.05 లక్షల విలువైన చెక్కులు అందించారు. ఆ సందర్భంగా మీడియాతో మాట్లాడిన చీఫ్ విప్ జీవీ గడిచిన ఒక్క ఏడాదిలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో 50,250 మందికి రూ. 394 కోట్లు సీఎంఆర్ ఎఫ్ ద్వారా అందించామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడాలనే ఒకేఒక్క సంకల్పంతో పని చేస్తున్న ఈ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ సహాయం అందిస్తోందని, ఇప్పటివరకు వినుకొండ నియోజకవర్గంలో 604 మందికి రూ. 4.72 కోట్లు పంపిణీ చేశామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో 24 గంటల్లోనే సాయం అందించగలుగుతున్నామన్నారు. ప్రజల్ని కాపాడుకునే ప్రభుత్వానికి, జగన్‌లా వేధించి ప్రాణాలు తీసే వారికి ఇదే తేడా అన్న జీవీ కొన్నిరోజులుగా జగన్, వైకాపా చేస్తున్న రాజకీయ విమర్శలు, పోలీసులపై వారి బెది రింపులను తీవ్రంగా ఖండించారు. అవినీతి, అరాచకం అనే రెండు పదాలలకే కేరాఫ్‌గా మిగిలి పోయిన వైకాపా ప్రజలు బుద్ధి చెప్పినా సైకోల్లానే ప్రవర్తించడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే పోలీసుల సంగత తేలుస్తామని బెదిరిస్తున్న జగన్ కలలు ఎప్పటికీ తీరే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. దళితులు, బీసీల్ని పొట్టన పెట్టుకున్న దారుణాల్ని మరిచిపోయి మళ్లీ అధికారం అంటున్న జగన్ పార్టీకి ఈసారి సింగిల్ డిజిట్ సీట్లు కూడా వచ్చే అవకాశం లేద ని చురకలు వేశారు. జల్లయ్య, చంద్రయ్య లాంటి బీసీలను వేటకొడవళ్లతో నరికించారని, దళితుల డోర్ డెలివరీగా చేసిన నాటి దుర్మార్గాలను జగన్ ఎప్పటికీ కడుక్కోలేరన్నారు. వాటికి శాస్తిగానే ప్రజలు 151 నుంచి 11కి పడేసిన పార్టీకి తిరిగి అధికారం ఎప్పటికీ సాధ్యమయ్యే మాట కాదన్నారు. జగన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే ఈ రాష్ట్రం చీకటిలోకి వెళ్లిపోతుందని ప్రజలు అర్థం చేసుకున్నారు కాబట్టే 94శాతం స్ట్రైక్ రేట్, 164 స్థానాలతో కూటమికి పట్టం కట్టారని చెప్పారు. ప్రజల ఆ తీర్పును అంగీకరించకుండా, అధికారంపై భ్రమలో ఉన్న జగన్, ఆ పార్టీ నేతలు ఇకనైనా ప్రజాస్వామ్య విలువలకు గౌరవం చూపాలని సూచించారు.

# శానంపూడి వైసీపీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన పంతగాని నరసింహారావు,

## ఇక్కడ పార్టీలో దారుణమైన అవమానకరమైన పరిస్థితుల వల్లే రాజీనామా చేయవలసి వచ్చింది, సింగరాయకొండ మండల ఎస్సీ సెల్ మాజీ కన్వీనర్ పంతగాని నరసింహారావు,



సింగరాయకొండ ( పలనాడు జ్యోతి) జులై 18, ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గ పరిధిలో ఉన్న, సింగరాయకొండ మండలం శానంపూడి గ్రామ నివాసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మండల ఎస్సీ సెల్ మాజీ కన్వీనర్ పంతగాని నరసింహారావు, తమ సభ్యత్వానికి రాజీనామా చేశారు, 2056264 తన సభ్యత్వం రసీదు నెంబర్ కూడా ఆయన తెలియజేశారు, పార్టీలో ఇక్కడ ఏకపక్ష రాజకీయ పోకడి వల్ల పార్టీలో సఖ్యత పూర్తిస్థాయిలో లోపించడం వల్లే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయవలసి వచ్చిందని, పంతగాని నరసింహారావు శుక్రవారం నాడు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు, మాకు ఓట్లు లేవని, మేము చెబితే ఎవరూ ఓట్లు ఎవరు కూడా వేయరు అని పార్టీ కార్యాలయం వద్ద నేతలకు చెప్పుకోవడం సిగ్గుచేటని పంతగాని నరసింహారావు హితవు పలికారు, పార్టీ ఎదుగుదల కోసం పార్టీ అభ్యర్థి విజయం కోసం పార్టీ ఆవిర్భావము నుంచి కష్టపడి పని చేస్తుంటే, అన్ని వర్గాల ప్రజలను కార్యకర్తలను నాయకులతో సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకొని, పార్టీని బలోపేతం చేస్తున్న తరుణంలో, మాపై కోవర్టులు అని ముద్ర వేయటం ఎంతవరకు సమంజసం అని పంతగాని నరసింహారావు ఆవేదన వ్యక్తం చేశారు, ఇలా పార్టీలకు సభ్యత్వాలకు ప్రతి గ్రామములో మాలాగా రాజీనామాలు చేస్తూ పోతుంటే, మిగిలేది పార్టీ జెండా మాత్రమేనని పంతగాని గుర్తు చేశారు, నిజ నిజాలు వాస్తవాలు అసలు విషయాలు గ్రామములో నియోజకవర్గ నాయకుడు మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఒక్కసారి ఆరా తీసినట్లైతే అసలు విషయాలు బయటకి వస్తాయని, పంతగాని నరసింహారావు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు, పార్టీలో ఎవరైనా చెడు విషయాన్ని ఎదురు తిరిగి మాట్లాడితే పార్టీలో కోవర్టులు అని ముద్ర వేయటం, మంచి పద్ధతి కాదని పంతగాని నరసింహారావు ఆవేదన వ్యక్తం చేశారు, నేటి కాలానికి కోవర్టులు అని ముద్ర వేయడం, మాలాంటి సిన్సియర్ నాయకుల కు పార్టీలో కోవర్టు ముద్ర వేయటం, పార్టీ కోసం త్యాగం చేసిన మాలాంటి నాయకులకు ఈ గ్రామంలో నేటి కాలానికి కోవర్ట్ ముద్ర వేయటం సిగ్గుచేటని పంతగాని నరసింహారావు ఆవేదన వ్యక్తం చేశారు, మీరు సిన్సియర్ నాయకులు అయితే శానంపూడి గ్రామంలో గడచిన శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మెజార్టీ సుమారు 700 ఓట్ల మెజార్టీ ఎందుకు వచ్చింది అంటూ పంతగాని నరసింహారావు శుక్రవారం నాడు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు, ఇకనైనా పార్టీలో కష్టపడి పని చేసే నాయకులను గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉందని పంతగాని నరసింహారావు శు క్రవారం నాడు పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు, ఇలాంటి సిన్సియర్ నాయకులు పార్టీకి సభ్యత్వానికి రాజీనామా చేయటం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిన్సియర్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు, తన రాజీనామా లెటర్ ను ప్రకాశం జిల్లా కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మాజీ మంత్రివర్యులు పీఏసీ సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ నీ ఆమోదించవలసిందిగా పంతగాని నరసింహారావు కోరుతున్నారు

# భద్రాద్రిలో మాదకద్రవ్యాలను నిర్మూలించాలి

## శివారు కాలనీలలో పోలీసు నిఘా పెంచాలి ...
## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐకి వినతి పత్రం ....



పల్నాడుజ్యోతి : జులై 18, భద్రాచలం యువకుల జీవితాలను నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాలను నిర్మూలించాలని పట్టణ వ్యాప్తంగా శివారు కాలనీలలో పోలీస్ నిఘా పెంచిఅసాంఘికకార్యక్రమాలకు చెక్ పెట్టాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శు క్రవారం పట్టణ ఎస్సై సతీష్ కుమార్ కి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆది సతీష్ బాబులు మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాలకు భద్రాచలం సరిహద్దు కేంద్రంగా ఉండటంతో చతిస్గడ్ ఒడిస్సా రాష్ట్రాల నుండి గంజాయి విపరీతంగా రవాణా జరుగుతుందని ఈ నేపథ్యంలో పట్టణంలో యువకులు, విద్యార్థులు సైతం గంజాయి కి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గంజాయి అక్రమ మద్యం ప్రభావంతో యువత శనికి ఆవేశంలో హత్యలు దొంగతనాలకు పాల్పడుతున్నారని ఇటీవల జరిగిన ఘటనలే వాటికి ప్రత్యక్ష నిర్దర్శనమని అన్నారు అంతేకాకుండా పట్టణవ్యాప్తంగా శివారు కాలనీలలోరాత్రిసమయాలలో యువకులు, గుంపులు గుంపులుగా చేరి మద్యం సేవిస్తూ గొడవలకు దిగుతున్నారని దీనివల్ల శాంతిభద్రతలు లోపించి అసాంఘిక కార్యక్రమాలు రోజురోజుకిపెరిగిపోతున్నాయని శివారు కాలనీలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని కోరారు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు యువకులకు భవిష్యత్తులో మాదకద్రవ్యాల నిర్మూలన కొరకు సెమినార్లు సదస్సులు నిర్వహిస్తామని అన్నారు అనంతరం డివైఎఫ్ఐ బృందం నుండి వినతి పత్రం స్వీకరించిన పట్టణ ఎస్సై సతీష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికే అనుమాన స్పందన ప్రాంతాలపై పోలీస్ నిఘా పెంచామని రాత్రిపూట పట్టణ వ్యాప్తంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని శాంతి భద్రత పరిరక్షణ కొరకు కావలసిన అన్ని చర్యలను చేపడుతున్నామని తెలిపారు ఇదే సందర్భంలో పోలీసులకు ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు సహకరించి యువకులు విద్యార్థులు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉండేందుకు వారిని చైతన్యపరిచేందుకు కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణఉపాధ్యక్షులు వాకదాని మురళీకృష్ణ పోసి అజయ్ కుమార్ నాని శ్రీను తదితరులు పాల్గొన్నారు

# చదువుతోనే సమాజం మార్పు : జంధ్యాల రఘుబాబు

కర్నూలు :పలనాడు జ్యోతి: చదువుతోనే సమాజం మార్పు చెందుతుందని సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు అన్నారు. శుక్రవారం స్థానిక కార్మిక కర్షక భవన్లో టి సి లక్ష్మమ్మ పదవ వర్ధంతి సభ ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్. అలివేలు అధ్యక్షతన జరిగింది. ముందుగా టి.సి. లక్ష్మమ్మ చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా" ప్రస్తుత సమాజంలో బిమహిళలు" అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జంధ్యాల.రఘుబాబు మాట్లాడుతూ టి.సీ లక్ష్మమ్మ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినప్పటికీ కుల మతాలకతీతంగా అందర్నీ దగ్గర చేర్చుకొని ఆప్యాయంగా పలకరిస్తూ ఉండేది అన్నారు. తన కుటుంబ బాధ్యతలతో పాటు తెల్లవారుజామున లేచినప్పటి నుంచి పడుకునేంతవరకు కష్టపడుతూ మహిళలను చైతన్య పరిచి మహిళా సంఘం అభివృద్ధికి కృషి చేశారన్నారు.

పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
RNI. No. APTEL/2023/86199

శనివారం.19.07.2025

## ,,జిల్లా ఎస్పీజిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నెల్లూరు పోలీసులు- జిల్లా యస్.పి. జి. కృష్ణకాంత్,

### బోగోలు ఎస్ఐ నక్క ప్రభాకర్ ఆధ్వర్యంలో....



నెల్లూరు పలనాడు జ్యోతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సూచనల మేరకు, బోగోలు ఎస్ఐ నక్క ప్రభాకర్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రజలకు, మహిళలకు, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, సైబర్ మోసాల గురించి, రోడ్డు ప్రమాదాల గురించి, మహిళలు మరియు బాలబాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న నెల్లూరు పోలీసులు. మహిళల రక్షణకవచం "శక్తి" యాప్ అని, ప్రతి మహిళ ఫోన్లో శక్తి యాప్ ఉండాలి. మహిళల రక్షణ కవచం శక్తి యాప్ అని, ప్రతి ఒక్క మహిళ, గృహిణులు, విద్యార్థినిలు, బాలికలు మొబైల్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీస్ వారి తక్షణపు సహాయం పొందాలని తెలిపారు. మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకునే విధానం, దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక, వెట్టిచాకిరీ వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్, చట్టాలు, మాదకద్రవ్యాల నిషేధం, డయల్ 100, 112, 1098, 1930, ఈగల్ సెల్-1972 మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గారి ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సూచనల మేరకు, విస్తృతంగా ప్రజలకు, మహిళలకు, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, సైబర్ మోసాల గురించి, రోడ్డు ప్రమాదాల గురించి, మహిళలు మరియు బాలబాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్న నెల్లూరు పోలీసులు. మహిళల రక్షణకవచం "శక్తి" యాప్ అని, ప్రతి మహిళ ఫోన్లో శక్తి యాప్ ఉండాలి. మహిళల రక్షణ కవచం శక్తి యాప్ అని, ప్రతి ఒక్క మహిళ, గృహిణులు, విద్యార్థినిలు, బాలికలు మొబైల్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయంలో పోలీస్ వారి తక్షణపు సహాయం పొందాలని తెలిపారు. మొబైల్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకునే విధానం, దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక, వెట్టిచాకిరీ వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్, చట్టాలు, మాదకద్రవ్యాల నిషేధం, డయల్ %జ100, 112, 1098, 1930 ష్ర అ%, ఈగ,,ల్ సెల్-1972 మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 1

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు



అమరావతి పలానాడు జ్యోతి మోసం చేసి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు అన్నారు. శుక్రవారం అమరావతి పెదకూరపాడు మండలాల వైసిపి నేతలతో సమావేశం నిర్వహించారు. టిడిపి ఎన్నికల సమయంలో ప్రజలకు హామీల బాండ్లను ఇచ్చిఒకటి కూడా నెరవేర్చలేదని ఆయన అన్నారు. తల్లికి వందనం సగం ఇచ్చే సగం ఇవ్వలేదని అన్నారు. అన్నదాత సుఖీభవ ఇంకా పడలేదన్నారు. ఉచిత బస్సు జిల్లా మారితే టిక్కెటు తీసుకోవాలని అదింకా ఆనందమే కాలేదని అన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీల మేనిఫెస్టోను క్యూఆర్ కోడ్ తో సహా విడుదల చేశారు. ప్రతి నాయకుడు ఇంటింటికి వెళ్లి చంద్రబాబు ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారు పూర్తిగా కార్యకర్తలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. గూగుల్లో క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే హామీల చిట్ట వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు పావిరిశెట్టి హనుమంతరావు నాయుడు రాంబాబు మంగి శెట్టి కోటేశ్వరావు, పెదకూరపాడు ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, జడ్పిటిసి కంకణాల శివాజీ, బత్తుల కోటేశ్వరరావు, బచ్చు హనుమంతరావు, శ్రీనివాసరెడ్డి, బాజీ, తదితరులు పాల్గొన్నారు.

## సి.సి రోడ్, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి దుర్గేష్



నిడదవోలు (తూర్పు గోదావరి) :పలనాడు జ్యోతి: పట్టణంలో సి.సి రోడ్, డ్రైన్ నిర్మాణ పనులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేశ్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. నిడదవోలు పురపాలక సంఘం ఆధ్వర్యంలో రుడా, 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.147.40 లక్షల అంచనాలతో 9, 10 వ వార్డుల పరిధిలో ఉన్న ఆర్.టీ.సి బస్ స్టాండ్ జంక్షన్ నుండి వయా రామదాసు స్ట్రీట్ మీదుగా వీక్లీ మార్కెట్ జంక్షన్ వరకు నిర్మించ తలపెట్టిన సి.సి రోడ్, డ్రైన్ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ అధ్యక్షతన మంత్రి దుర్గేష్, రూడ చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ఇప్పటివరకు నిడదవోలు పట్టణమునకు చేసిన అభివృద్ధిని వివరించి, రాబోవు రోజుల్లో నిడదవోలు పట్టణాన్ని ఏ విధంగా అభివృద్ధి ప్రణాళికలను కలిగివున్నారో తెలిపారు. ఈ కార్యమమునకు అతిథులుగా జాయింట్ కలెక్టర్, అదనపు జిల్లా మెజిస్ట్రేట్ అండ్ రూడా వైస్ చైర్మన్ ఎస్.చిన్న రాముడు, కొవ్వూరు ఆర్డీవో సుస్మితారాణి హాజరైనారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి కృష్ణవేణి, మున్సిపల్ వైస్ చైర్మన్ వజీరుద్దీన్, కౌన్సిలర్లు, కూటమి నాయకులు, జువ్వల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి సేవలో ఎమ్మెల్సీ గాదె..



అమలాపురం/సఖినేటిపల్లి పలనాడు జ్యోతి, జూలై 18:అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం, అంతర్వేది గ్రామములో వేంచేసియున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు దర్శనం చేశారు. ఆలయ పండితులచే వేదాశీర్వచనం అందించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వరప్రసాద్ శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదములు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సన్నిహితులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోంది రాష్ట్రంలో ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు: బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ పలనాడు జ్యోతి ప్రతినిధి వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ వినుకొండ: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కనీసం పంటలకు మద్దతు ధరను కల్పించలేని ప్రభుత్వం దిక్కుమాలినదని మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు తీవ్ర విమర్శలు చేశారు. గతంలో పచ్చగా కనిపించే పల్లెలు, నేడు మద్యం ప్రవాహాలలో కొట్టుకుపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ జరిగిందని, అయితే కూటమి ప్రభుత్వం ఇప్పుడు ఇంటింటికీ మద్యం సరఫరా చేస్తోందని విమర్శించారు. అలాగే, తన ప్రభుత్వ హయాంలో మంజూరైన 100 పడకల ఆసుపత్రిని కట్టకుండా కాలయాపన చేస్తున్నారని, ఇందుకు ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే ఆంజనేయులు రాజకీయ స్వార్థాలే కారణమని ఆరోపించారు. ఆసుపత్రి కడితే బ్రహ్మనాయుడు కి పేరు వస్తుందనే ఉద్దేశంతో ఆసుపత్రికి అన్ని అనుమతులు వచ్చినా కట్టకుండా నిలిపేశారని వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మ నాయుడు అన్నారు.

## నేడు విద్యుత్(వ్యవసాయ) సరఫరాకు అంతరాయం.

భట్టిప్రోలు పలనాడు జ్యోతి: భట్టిప్రోలు మండల పరిధిలోని పెదపులివర్రు ఎస్ ఎస్ ఫీడర్ పరిధిలో శనివారం వ్యవసాయ అవసరాల కొరకు వినియోగించే విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని భట్టిప్రోలు సబ్ స్టేషన్ ఏఈ ఎం శాంత కుమారి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యుత్ లైన్ల మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పెదపాలెం పెద పులివర్రు,గుత్తా వారి పాలెం,జిలుగు వారి పాలెం, అక్కివారిపాలెం, గొరిగపూడి, ఓలేరు,కన్నెగంటి వారి పాలెం,తూర్పు పాలెం, వెంకట్ రాజు నగర్ గ్రామాల వ్యవసాయ పంపు సేట్లకు వినియోగించే విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందని ఆమె తెలిపారు. ఈ అసౌకర్యాన్ని రైతులు, తెలుసుకొని సహకరించవలసిందిగా ఆమె కోరారు. గృహ అవసరాలకు వినియోగించే విద్యుత్ యధావిధిగా కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు.

## అడిషనల్ ఎస్పీ ని కలిసిన జనసేన పార్టీ సీనియర్ నేత టోనీ బాబు



నెల్లూరు ( పలనాడు జ్యోతి ) జూలై 18 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో లిజనసేన పార్టీ సీనియర్ నాయకులు పి.టోనీ బాబు నెల్లూరు నగరంలో యువత గంజాయి కి అలవాటు పడి ప్రజలను, కాలేజీ విద్యార్థులను గంజాయి మత్తులో ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వీటినటిని దృష్టిలో ఉంచుకొని నెల్లూరు పోలీస్ అధికారులు నగరం లో అవగాహన కార్యక్రమంలో చేపట్టాలని. అలాగే బిక్షాటన చేసే పిల్లలు వైట్నర్, ఇతర మత్తు పాదాలకు బానిసలై మతిస్థిమితం కోల్పోయే స్థితిలో ఉన్నారు వాటినన్నిటినీ దృష్టిలో ఉంచుకొని ఒక కమిటీ ఏర్పాటు చేయాలని. నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ద్వారా అడిషనల్ ఎస్పీ సౌజన్య ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు బుదూరి వెంకటేష్. పాల్గొన్నారు.

## 21న 'చలో విజయవాడ'

నిడదవోలు : పలనాడు జ్యోతి: విద్యుత్ ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న చలో విజయవాడ విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కెవెల్ఎన్.రాజు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక డివిజన్ విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఇటిసి ఇచ్చిన పిలుపుమేరకు ఈ నెల 21న విజయవాడ రామవరప్పాడు జంక్షన్ నుంచి విద్యుత్ సౌధ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ర్యాలీలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంటాక్ట్ కార్మికుల రెగ్యులర్ చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, అన్‌లిమిటెడ్ మెడికల్ పాలసీ ఇవ్వాలని, గ్రాట్యుటీ సదుపాయం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని, కారుణ్య నియామకాలు ఇవ్వాలని, ఇపిఎఫ్ టు జిపిఎఫ్ కల్పించాలని తదితర సమస్యల మీద నిర్వహిస్తున్న ర్యాలీని ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బివివి.సత్యనారాయణ, ఎన్.త్రిమూర్తులు, కె.భరత్, కిరణ్‌కుమార్, వినోద్, కరుణ జ్యోతి పాల్గొన్నారు.

## టిడిపికి రాజీనామా చేసి వైసీపీలో చేరిన 17వ డివిజన్ కార్పొరేటర్ పేనేటి సుధాకర్.

### నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో భారీగా టీడీపీ నుంచి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు




నెల్లూరు పలనాడు జ్యోతి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఆనం విజయకుమార్ రెడ్డి గారి సమక్షంలో చింతరెడ్డిపాళెంలోని ఆనం విజయకుమార్ రెడ్డి గారి కార్యాలయం నందు అధికార టీడీపీ పార్టీ వీడి వైసీపీలో చేరిన 17వ డివిజన్ కార్పొరేటర్ పేనేటి సుధాకర్ మరియు 17వ డివిజన్ నుంచి 200 కుటుంబాలు. ఈ సందర్భంగా 17వ డివిజన్ కార్పొరేటర్ పేనేటి సుధాకర్ గారు మాట్లాడుతూ... నాకు కార్పొరేటర్ పదవి జగన్ మోహన్ రెడ్డి గారి వల్ల వచ్చింది. టీడీపీ నాయకుల అరాచకాలు, ఇబ్బందులకు గురై విధిలేని పరిస్థితులలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి దూరమైనాము. నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ ఆనం విజయకుమార్ రెడ్డి గారి నాయకత్వం మీద నమ్మకంతో పార్టీలోకి రావడం జరిగింది. పార్టీ బలోపేతానికి నేను సాయి శక్తుల కృషిచేసి జగన్ మోహన్ రెడ్డి గారితో కలిసి నడుస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఆనం విజయకుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ... నెల్లూరు రూరల్ వై.సి.పి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి నేను అందుబాటులో ఉంటూ మీకు అండగా ఉంటానని తెలియజేశారు. ప్రతి ఒక్క నాయకుడు మరియు ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. గతంలో పార్టీని వీడిన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరల తిరిగి పునరాలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర అధ్యక్షుడు మరియు 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, 17వ డివిజన్ ముఖ్య నాయకులు సి.హెచ్ ప్రభాకర్ రెడ్డి, హరిబాబు, గోపి, భాస్కర్, ఓబుల్ రెడ్డి, రూపేష్, చిన్న, ఉదయ్ భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు సేవ చేస్తున్న వేమిరెడ్డి దంపతులు



కొడవలూరు( పలనాడు జ్యోతి) జూలై 18 పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం తెలుగుదేశం పార్టీలో సేవా దృక్పథంతో జిల్లాలో అనేకమంది పేదలకు సేవలు చేస్తున్న కోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మరియు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేదలకు చేసే సేవలకు ప్రజలు బ్రహ్మరథం పడుతుండడంతో చూసి ఓర్చుకోలేనటువంటి మాజీ వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇటీవల కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై అసభ్యకర పదజాలంతో మాట్లాడిన మాటలను చూసి చలించి పోయిన నార్త్ రాజుపాలెం గ్రామ పంచాయితీ ప్రజలు మరియు బండి కిరణ్ కుమార్ సతీమణి గుంజి మాలిని దేవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని తమ నివాసం నందు కలిసి మాట్లాడడం జరిగింది ప్రశాంతి అమ్మ మీరు బాధపడకండి భగవంతుడు అటువంటి నీచపు మాటలు మాట్లాడిన వ్యక్తులకు తగిన బుద్ధి చెబుతాడు మీలాంటి సేవ భావం కలిగిన ఎమ్మెల్యే నీ ఇంతవరకు మేము ఎన్నడూ చూడలేదు మీరు మాకు శాశ్వత ఎమ్మెల్యేగా కావాలి అని తమ ఆశను వ్యక్తం చేశారు రాబోయే ఎన్నికలలో మహిళలకు విలువయ్యని ఆ వైఎస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యేని మా గడపలకు కూడా రానివ్వము ఏ విధంగా తగిన బుద్ధి చెప్పాలో కూడా మాకు తెలుసు అని తమ ఆవేదన వ్యక్తం చేశారు మేము ఎల్లప్పుడూ మీ వెంటే నడుస్తాం మీ వెంటే ఉంటాం అమ్మ అంటూ తమ సంఘీభావం తెలిపారు

## కలిగిరి ఏపీ మోడల్ స్కూల్ నందు ఒకేరోజు 150 మొక్కలు నాటిన సంయుక్త సేవా సంస్థ

### అభినందించిన సీఐ, ఎం ఈ ఓ గార్లు



నెల్లూరు పలనాడు జ్యోతి ఈరోజు 18-07-2025 శుక్రవారం కావలి పట్టణానికి చెందిన సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆ సంస్థ సభ్యురాలు వృత్తి రీత్యా విదేశాల్లో ఉంటున్న కావలి పట్టణం నివాసులు ఎన్నారై నీలిమ గారి సహకారంతో నెల్లూరు జిల్లా కలిగిరి లోని ఏపీ మోడల్ స్కూల్ నందు ఒకేరోజులో 150 మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలిగిరి సీఐ వెంకటనారాయణ, మండల విద్యాశాఖాధికారి సురేష్, ఎస్ ఐ ఉమాశంకర్,పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు ,సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ సభ్యులు ఎం చంద్రశేఖర్ , మేడం పెంచల నరసింహారెడ్డి , షేక్ మంజాన్ బీ,డిడిపి మండల కన్వీనర్ బి.క్రిష్ణారెడ్డి, సర్పంచ్ వెంకట సుబ్బయ్య,ఎస్ ఎం సి చైర్మన్ కొండారెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు,ఎన్ సి సి విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ వెంకట నారాయణ,ఎంఈఓ సురేష్ గార్లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం సంయుక్త సేవా సంస్థ నేడు కలిగిరి మోడల్ స్కూల్ నందు 150 మొక్కలను నాటడం గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు తమకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. సంయుక్త సేవా సంస్థను స్థాపించి తద్వారా ఆటో డ్రైవర్ సురేంద్ర చేస్తున్న సేవలను అభినందించారు. అవసరమైతే తమ యొక్క సహాయ సహకారాలు కూడా సంస్థకు అందజేస్తామని తెలిపారు. ఎం పి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు మాట్లాడుతూ తమ పాఠశాలలో నాటేందుకు మొక్కలు కావాలని సంయుక్త సేవా సంస్థను సంప్రదించిన వెంటనే వారు స్పందించి నేడు మా పాఠశాల ఆవరణంలో 150 మొక్కలు నాటడం తమకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు. మొక్కలను సంరక్షించే బాధ్యతను తాము తీసుకుంటామని, ప్రతి ఒక్క మొక్క బతికే విధంగా చూస్తామని తెలిపారు. సహాయం అందజేసిన నీలిమను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్రను పలువురు అభినందించారు. సంస్థ సభ్యులు మాట్లాడారు తమ యొక్క సంయుక్త సేవా సంస్థ ద్వారా గతంలో 1800 మొక్కలు పైగా నాటడం జరిగిందని తెలిపారు. నేటితో 2000 మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం సంయుక్త సేవా సంస్థ రాబోయే రోజుల్లో కూడా అనేక మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అడిగిన వెంటనే స్పందించి సహాయం అందజేసిన నీలిమకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు

## ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతిపౌరుడి న్యాయమే కూటమి ధ్యేయం: చీఫ్ విప్ జీవీ

### ప్రజా దర్బార్‌లో వినతులు స్వీకరించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





వినుకొండ పలనాడు జ్యోతి ప్రతినిధి వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రతి ఇంటికీ సంక్షేమంతో పాటు ప్రతిపౌరుడికి న్యాయమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, ఆ దిశగానే ప్రజాదర్బార్‌ల ద్వారా గణనీయమైన మార్పు తీసుకుని వస్తున్నామన్నారు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. వినుకొండ నియోజకవర్గంలోని ప్రతి అధికారి అర్జీలు తిరిగి రాకుండా.. పరిష్కారమే అజెండా కావాలన్న లక్ష్యంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. వినుకొండలోని చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన నిర్వహించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభించింది. వివిధ సమస్యలపై 185 అర్జీలు వచ్చాయి. అవన్నీ ఓపికగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యుత్, రెవెన్యూ సమస్యలు, పింఛన్లు సహా తదితర అంశాలకు సంబంధించి ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. వాటిల్లో అప్పటికప్పుడే కొందరి సమస్యలపై సంబంధిత శాఖల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నామన్నారు. ఇక్కడకు వచ్చే విజ్ఞప్తులపై అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసానికి ఎలాంటి ఇబ్బంది వాటిల్లకుండా చూడాలని కోరారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు తమ బాధలు చెప్పడానికి ఎక్కడికీ వెళ్లలేక విసిగిపోయారని, ఇప్పుడు తలుపు తట్టగానే స్పందించే ప్రభుత్వాన్ని చూసి ఆశతో ముందుకు వస్తున్నారని అభిప్రాయపడ్డారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.


# కడియం రైల్వే గేటు మూసివేత




తూర్పు గోదావరి జిల్లా : రాజమహేంద్రవరం, పలనాడు జ్యోతి: ఈనెల 18వ తారీఖు ఉదయం 7 గంటల నుండి 24వ తారీఖు సాయంత్రం 6 గంటల వరకు కడియం మరియు రాజవోలు మార్గాలను కలిపే కడియం రైల్వే గేటును అత్యవసర ట్రాక్ మరమ్మతు పనుల నిమిత్తం వారం రోజులు పాటు మూసివేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే రాజమహేంద్రవరం శాఖ సీనియర్ సెక్షన్ ఇంజనీర్ వారు ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు ఈ వారం రోజులపాటు వారి యొక్క వాహనాలను వేరే మార్గం నుండి ప్రయాణం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

# బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి

## పాటంశెట్టి సూర్యచంద్ర సామాజిక ఉద్యమకారుడు



బూరుగుపూడి పలనాడు జ్యోతి: నేటి బాలలే రేపటి పౌరులనీ, విద్యార్థి దశలో ఉన్నవిద్యార్థులంతా ప్రతిరోజు పాఠశాలకు వెళ్లి చక్కటి విద్యను అభ్యసించడం వల్ల వారి భవిష్యత్తు బాగుంటుందని, మంచి ఆదర్శవంతమైన పౌరులుగా పాఠశాల వారిని తీర్చిదిద్దుతుందని పాటంశెట్టిసూర్యచంద్రబూరుగుపూడి గ్రామంలో బడి మానేసిన విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు, విద్యార్థులకు విద్య యొక్క ప్రాధాన్యత వివరించి చైతన్యపరిచి

పాఠశాలలో చేర్పించడంజరిగింది. యువత,ప్రజా ప్రతినిధులు ప్రతి ఒక్కరూ రాజకీయ పార్టీలకు అతీతంగా బడికి వెళ్ళని బడి ఈడు పిల్లలు అందరిని అన్ని గ్రామాలలో గుర్తించి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులను చైతన్యపరిచి పాఠశాలల్లో చేర్పించాలని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి ఉపాధ్యాయులు పెద్దిరాజు,ఉపాధ్యాయులందరూ డ్రాప్ అవుట్ రహిత గ్రామంగా చేయడానికి కృషి చేస్తామని తెలిపారు

# ఉపసభాపతికి పుష్పగుచ్ఛం అందించిన ఉండి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు



ఉండి: పలనాడు జ్యోతి:,విదేశీ పర్యటన ముగించుకొని స్వదేశం ఉండి నియోజకవర్గానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఉప సభాపతి ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణమరాజుకు ఉండి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బురిడి సురేష్ బాబు కొక్కిరిగడ్డ ఇస్రాయిల్ బాబు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తూ ఉండి నియోజకవర్గ ప్రజలకు కంటికి రెప్పలా కాపాడుతూ నిరంతరం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజా నాయకుడిగా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ఉపసభాపతి ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు ఉండి నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా రావడం ఉ ండే నియోజకవర్గ ప్రజల అదృష్టమని వారు కొనియాడారు. 2019 నుండి 2024 వరకు ఎంపీగా ఉన్న ఆయన నరసాపురం పార్లమెంటు పరిధిలో ఆయన సేవను అందించాలనుకున్న ఆనాటి ప్రభుత్వం నరసాపురం పార్లమెంటు పరిధిలో అడుగుపెట్టనివ్వకపోవడం వల్ల పార్లమెంట్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉ ండిపోయిందని వారు విమర్శించారు. రఘురామ కృష్ణంరాజు చేస్తున్న అభివృద్ధి రాష్ట్రంలో అన్ని నియోజకవర్గానికి ఆదర్శంగా నిలుస్తుందని వారన్నారు. ప్రభుత్వం దగ్గర నిధులు లేనప్పటికీ స్నేహితులను బంధుమిత్రులను కలుపుకొని ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుతున్నారని వారన్నారు. అధికారమనేది అలంకారప్రాయం కాకుండా అధికారం అంటే బాధ్యత అని రఘురామ కృష్ణంరాజు నిరూపించారని వారన్నారు.

# నాటు సారా బట్టీలుపై గోకవరం పోలీసులు దాడులు.

గోకవరం పలనాడు జ్యోతి: కోరుకొండ సీఐ వై.సత్యకిషోర్ పర్యవేక్షణలో గోకవరం ఎస్ఐ పవన్ కుమార్ వారి సిబ్బందితో ఇటికాయలపల్లి గ్రామ శివారులో నాటు సారా కాస్తున్న వారి పై రైడ్ చేసి 30 లీటర్ల సారా ని స్వదినపరుచుకుని , 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారుఅలాగే రంపఎర్రంపాలెం గ్రామ శివారులో నాటు సారా కాస్తున్న వారి పై రైడ్ చేసి 10 లీటర్ల సారా ను స్వదినపరుచుకుని , 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. అనంతరం వారిపై కేసులు నమోదు చేసినట్లు గోకవరం ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు. అదే విధంగా మండలం లో ఎక్కడైనా నాటు సార కాసిన అమ్మిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చెయ్యడం జరుగుతుంది అని అదే విధంగా విలువైన సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోసకం ఇవ్వబడును మరియు వారి విషయములు గోప్యంగా ఉంచబడును అని గోకవరం ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.

# ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా పవన్ కుమార్



పాలకొల్లు: పలనాడు జ్యోతి: ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలకొల్లు పూలపల్లి గ్రామానికి చెందిన పి వి ఎల్ ఎం పవనకుమార్ ఎంపికయ్యారు. గురువారం అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర స్థాయి సమావేశం ఒంగోలు లో నీ లింగం భవన్ నందు జరిగింది. గతం లో 2009 నుండి 2013 వరకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా పనిచేసినట్లు, మరలా ఇప్పుడు రాష్ట్ర స్థాయి పదవీ రావడం మరింత బాధ్యతను పెంచిందని ఆయన తెలిపారు. జిల్లా లో ఉన్న నిరుద్యోగ యువత సమస్యల పై తనవంతు కృషి చేస్తానని , పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. తనకు రాష్ట్ర కార్యవర్గ చోటు కల్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏఐవైఎఫ్ రాష్ట్ర నిర్మాణ బాధ్యులు కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పరుచూరి

రాజేంద్ర, ప గో జిల్లా సీపీఐ కార్యదర్శి కోనాల భీమారావు, జిల్లా ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నేతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.



గోకవరం పలనాడు జ్యోతి: గోకవరం సంజీవయ్య నగర్ కాలనీలో గోకవరం టౌన్ టిడిపి ప్రధాన కార్యదర్శి గున్నూరు లాజర్ ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు ముందుగా లాజర్ సూర్యకుమారి దంపతులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతులమీదుగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం జరిగింది. టిడిపి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమాన్ని సంజీవయ్య నగర్ కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆరాధ్య దైవం విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారకరామారావు గారి విగ్రహాన్ని గున్నూరు లాజర్ సంజీవయ్య నగర్ లో ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందనిఎన్టీఆర్ చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచి పోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్, గాజింగం సత్తిబాబు, ఉంగరాల రాము, పాలూరి బోను బాబు, దాసరి సీతారామకృష్ణ, మంగ రౌతు రామకృష్ణ, పిల్లా చంటిబాబు, చింతల రవికాంత్, ఎస్ బాబు, గల్లా రాము, పులపర్తి బుజ్జి, పైల శ్రీను, ఆచంట రాజు, గుండా శివ ప్రసాద్, మోట పత్తి ఆనంద్, చీకట్ల రాజు, చింతాటి వెంకన్న, అధిక సంఖ్యలో మహిళలుటిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మావుళ్ళమ్మ అమ్మవారి 50వ జాతర మహోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం: పలనాడు జ్యోతి: భీమవరం 37వ వార్డు యాదవుల వీధిలో గోపాలకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి 50వ జాతర మహోత్సవాన్ని గురువారం నిర్వహించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అమ్మవారి జాతర మహోత్సవాలను ప్రారంభించి గత 50 ఏళ్లుగా సంప్రదాయ బద్దంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం కేరళ డప్పుల వాయిద్యాలతో శక్తి వేషాల నృత్యాలతో అమ్మవారి జాతరను నిర్వహించారు. కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు పునకల శ్రీనివాస్, ఎన్ కాశీ, ప్రసాద్ రావు, ఎస్ చంటి, సత్యనారాయణ, దుర్గారావు, బి స్వామి, మాణిక్యాలరావు, ఎస్ సురేష్, రవికుమార్, గోపి, శ్రీను, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రపంచ యువ స్కిల్ డే కార్యక్రమం.




వినుకొండ పలనాడు జ్యోతి: వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ వినుకొండ:- స్థానిక శ్రీమతి గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో గురువారం నెహ్రూ యువ కేంద్రం గుంటూరు వారి సహకారం తో నేచురల్ హెల్త్ కేర్ సెక్రటరీ యన్. భగవాన్ దాస్ ఆధ్వర్యంలో ప్రపంచ యువ స్కిల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ దాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు అదనపు స్కిల్స్ కూడ నేర్చుకోవాలని అందులో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం, చిత్రాలేఖనం, ఆర్టిఫిషల్ ఇంటిలిజెంట్ కోర్సెస్, స్పోర్ట్స్ మొదలగున్నవి నేర్చుకోవాలన్నారు. ఇవి వారికీ భవిష్యత్తు లో ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమం నకు రిసోర్స్ పర్సన్ గా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు గజవల్లి సుబ్బయ్య హాజరయ్యారు.

# కడియం హై స్కూల్ నందు ఆహారం తనిఖీ చేసిన కూటమి ప్రభుత్వ నాయకులు





తూర్పు గోదావరి జిల్లా : పలనాడు జ్యోతి: ఈరోజు కడియం హై స్కూల్ నందు మధ్యాహ్నం భోజన పథకం కార్యక్రమంలో భాగంగా ఆహారం తనిఖీ చేసి రుచి చూసి పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది కూటమిని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం ఎంతో సంతృప్తినిచ్చింది ఆహార పదార్థాలు ఎంతో నాణ్యత రుచిగా ఉన్నాయి

ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గాడ్స్ ఫర్ ఆర్.టి.ఐ జిల్లా అధ్యక్షులు దామిశెట్టి నాగరాజు మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

# దురదృష్టవశాత్తు బాలుడి మృతి అత్యంత బాధాకరం : ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి ,రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి





తూర్పు గోదావరి జిల్లా : కోరుకొండ పలనాడు జ్యోతి: దివాన్ చెరువు గ్రామానికి చెందిన జంగాల వారి కుటుంబానికి చెందిన శ్రీను అనే ఆరేళ్ల బాలుడు చిన్న నీటి గోతులో పడిపోయి చనిపోవడం జరిగింది.. ఈ విషయం తెలుసుకున్న ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి ,రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి బాలుడి ఇంటికి చేరుకొని బాలుడి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. పంచాయితీ కుళాయి కోసం తీసిన గొయ్యిలో అనుకోకుండా పడి ఆరేళ్ల బాలుడు శ్రీను మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు.. బాలుడి మృతితో దివాన్ చెరువు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయన్నారు.. ఆడుకుంటూ ప్రమాదవశాత్తు గోతిలో పడిన మృతి చెందిన బాలుడుని తిరిగి తీసుకురాలేము కానీ బాలుడి పేరు ఎప్పటికి నిలిచిపోయేలా ఈ కాలనీ అభివృద్ధి చేస్తామన్నారు.. సంఘటనపై విచారణ జరిపి నిర్లక్ష్యం వహించిన స్థానిక పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సమస్యలు వెంటనే పరిష్కారం చేసిన ఎమ్మెల్యే బత్తుల.

**కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం కింద ప్రాంతం నుండి ఆలయ శిఖరాగ్రం వరకు .25 కిలోమీటర్ల రోప్ వే ఏర్పాటుకు త్వరలోనే టెండర్స్ ఆహ్వానం పలకనున్నారు ఎమ్మెల్యే "బత్తుల" ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పాలక మండలి గ్రామ పెద్దల ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్న "బత్తుల"**





కోరుకొండ పలనాడు జ్యోతి: రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వారి పాలక మండలి సమక్షంలో దేవస్థానం లో ఉన్న ప్రస్తుత లోటు పాట్లు గురించి గ్రామ పెద్దల సమక్షంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి తక్షణమే వాటిని పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేసి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధి కీ 36కోట్లు నిధులతో పనులకు టెండర్స్ కీ పిలవబోతున్నారు శుభవార్త తెలిజేసిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు "బత్తుల బలరామకృష్ణ" బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ.శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ప్రస్తుత పాలక మండలి అన్నవరం దేవస్థానం నుంచి తిరుపతి తిరుమల దేవస్థానికి దత్తత అప్పగించేలా భక్తుల కోరిక మేరకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నానని గత ప్రభుత్వం లో ఆలయ అభివృద్ధికి చోటు ఇవ్వలేదు అని కూటమి ప్రభుత్వం లో స్వామివారు అభివృద్ధి పదంలో తీసుకెళ్తున్నామని తెలిపారు.కేంద్రం, రాష్ట్రం పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే క్రమంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ పుణ్యక్షేత్రానికి మహర్దశ సిద్ధించాలనే మహా సంకల్పంతో. 0.25 కిలోమీటర్ల మేర ఆలయం కింద భాగం నుండి ఆలయం శిఖరాగ్రం వరకు రోప్ వే మరియు అనేక దేవస్థానం అభివృద్ధి పనులు పూర్తి చేసే బాధ్యత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మీ సరోజ వీర గణేష్ జనసేన మండలాధ్యక్షుడు అడ్డాల శ్రీను అడ్డాల శ్రీను, బదిరెడ్డి దొర, జాజుల గణేష్, తాటికొండ బుజ్జి, తాటికొండ శ్రీను , కోర్పు బుజ్జి, కామిశెట్టి దొరబాబు, కటకం చలం, కిమిడి శ్రీరామ్, చదువు ముక్తేశ్వరరావు, తన్నీరు తాతాజీ, తదితరతెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ లా నాయకులు, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆమోదం లేకుండానే ఉపాధి పనులా....!



ఉండి: పలనాడు జ్యోతి: గ్రామానికి ప్రథమ పౌరుడైన సర్పంచ్ సంతకం లేకుండానే అతని ఆమోదం పొందకుండానే ఉపాధి పనులు ఎలా చేస్తారని పలువురు విస్మయానికి గురయ్యారు. ఉండి మండలం ఉప్పులూరు గ్రామంలో గురువారం నిర్వహించిన ఉపాధి పథకం పై గ్రామ సభలో ఎస్ ఆర్ పి అచ్యుతరావు మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను సుమారు 24 లక్షల రూపాయలు విలువచేసే 40 పనులను నిర్వహించడం జరిగిందని ఇందులో సుమారు 17 లక్షల రూపాయల అధిక చెల్లింపులు జరగగా మస్టర్ మిస్టేక్ లు, ఒక బినామీ ఖాతా ఉందని తెలిపారు. ఈ పనులు సర్పంచ్ యర్రా దుర్గారావు సంతకం లేకుండా ఏ పని చేస్తున్నారో ఆయనకి చెప్పకుండా చేశారని ఇదే విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామని అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ దుర్గారావు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామ్ ను ఉపాధి పనుల వివరాలు అడిగితే వివరాలు చెప్పకుండా సంతకాలు చేయాలని తనపై ఒత్తిడి తెచ్చాడని దానివలన నేను సంతకం చేయకుండా శ్యాం పై డ్వామా ఏపీడి కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని పలువురు జనసేన నాయకులతో తనకు రాయబారం నడిపాడని తనను లంచం డిమాండ్ చేశానని అభియోగం తీసుకువచ్చాడని దేనికి లొంగక పోవడంతో ఎస్సీలను తిట్టాను అనే అపవాదు వేశాడని దుర్గారావు వివరించారు. కోలమూరు నీటి సంఘం అధ్యక్షులు యర్రా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సర్పంచ్ సంతకం లేకుండా అధికారులు ఏ విధంగా ఉపాధి పనుల నిధులను విడుదల చేస్తారని దీనిపై వివరణ ఇవ్వాలని లేని పక్షంలో స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లాల్సి వస్తుందని అధికారులను కోరారు.

ఏపీవో ఒమేగా రాజు మాట్లాడుతూ సర్పంచ్ సంతకం చేయలేదనే విషయం తనకు తెలియదని శనివారం జరిగే మండల స్థాయి సామాజిక తనిఖీలు డ్వామా పిడి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఉ ప్పులూరు గ్రామ పార్టీ అధ్యక్షులు లోకం సుబ్బారావు, గ్రామపంచాయతీ కార్యదర్శి డి శ్రీనివాస్, ఉపాధి హామీ శ్రామికులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## హెచ్చరిక!

ఒక దేశ అభివృద్ధికి, సమాజ ఆరోగ్యానికి ఆ దేశ ప్రజల ఆయుర్దాయమే కొలమానం. 'జీవితం ఒక ప్రవాహం. అదెప్పుడూ ముందుకే సాగాలి, వెనుకకు కాదు' అంటారు రవీంద్రనాధ్ టాగూర్. 'వికసిత్ భారత్' అని నినాదాలిస్తున్నా ప్రజల ఆయుష్షు మాత్రం వెనకడుగు వేస్తోంది. భారతదేశంలో ప్రజల ఆయుర్దాయం తగ్గినట్లు ఇటీవల వెలువడిన గణాంకాలు ఒకింత ఆందోళనకరమైనవే. దేశవ్యాప్తంగా ప్రజల సగటు ఆయుర్దాయం తగ్గిపోవడం గత 50 ఏళ్లలో ఇదే తొలిసారి. ఈ గణాంకాలు కేవలం సంఖ్యలు మాత్రమే కాదు, సమాజ ఆరోగ్య స్థితికి ప్రతిబింబాలు. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఆయుర్దాయం మరింత తగ్గిందని నివేదికలు చెబుతున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో 5.5శాతం మంది మురికివాడల్లో నివసిస్తున్నారు. పోషకాహార లోపంతో పిల్లలు, మహిళలు, వృద్ధులు ఎక్కువగా అనారోగ్యానికి గురవుతున్నారు. పట్టణాల్లో మెరుగైన వైద్యసేవలు అందుబాటులో వున్నప్పటికీ ఆధునిక జీవనశైలి వల్ల సంభవించే వ్యాధులు ఆయుర్దాయంపై ప్రభావం చూపుతున్నాయి. ఇది ఆయుష్షును తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. 'మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి. అది ఎవరి చేతుల్లోనూ లేదు' అంటారు గాంధీజీ.

భారత ప్రజల సగటు ఆయుఃప్రమాణం 70 ఏళ్లు కాగా, బంగ్లాదేశ్ 74, చైనా 79, అమెరికా 79, ఇంగ్లాండు 82, ఫ్రాన్స్ 83, జపాన్ 85, మొనాకో 86 ఏళ్లు. కానీ, ఒక్క భారత్‌లో మాత్రమే సగటు ఆయుఃప్రమాణంలో స్వల్ప తగ్గుదల నమోదైంది. కేంద్ర ప్రభుత్వ తాజా గణాంకాల ప్రకారం దేశ వ్యాప్తంగా ప్రజల ఆయుఃప్రమాణం గతంతో పోలిస్తే సగటున రెండు నెలల కాలం తగ్గినట్లు తేలింది. ఈ గణాంకాల ఆధారంగా 'డౌన్ టు ఎర్త్' ప్రచురించిన కథనం చర్చనీయాంశంగా మారింది. రెండు నెలల కాలం తక్కువగానే కనిపించినప్పటికీ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆయుఃప్రమాణాల లెక్కల్లో తగ్గుదల నమోదు కావడం ఇదే మొదటిసారి. 2016-2020 మధ్య 70 ఏళ్లుగా ఉన్న జీవిత కాలంైా% 2017-2021 మధ్య కాలంలో 69.8 ఏళ్లకు తగ్గింది. గ్రామీణ ప్రాంతాల్లో సగటున ఒక నెల కాలం, పట్టణ ప్రాంతాల్లో సగటున మూడు నెలల కాలపు జీవితకాలం తగ్గినట్లు తేల్చారు. ఆంధ్రప్రదేశ్‌లో 2016-20లో 70.6 సంవత్సరాలు సగటు జీవన ప్రమాణం నమోదు కాగా, 2017-21లో 70.3 నెలల కాలం నమోదైంది. జీవన ప్రమాణాలపై పడుతున్న కోతైా%ఆయుఃప్రమాణాలపై ప్రభావం చూపుతోందని ఇప్పటికే అనేక నివేదికలు చెబుతోన్న మాట. దేశంలో వాయు కాలుష్యం కూడా నానాటికీ పెరిగిపోతోంది. దీనివల్ల ప్రజల సరాసరి ఆయుర్దాయం 5.3 ఏళ్లు తగ్గిపోతుందని తాజాగా ఓ అధ్యయనం హెచ్చరించింది. 'ఆనందం అర్ణవమైతే/ అనురాగం అంబరమైతే/ అనురాగపుటంచులు చూస్తాం/ ఆనందపు లోతులు తీస్తాం..' అంటాడు మహాకవి శ్రీశ్రీ. ఈ ఏడాది ప్రపంచంలోనే అత్యంత ఆనందమయ దేశాల జాబితాలో భారత్ 118వ స్థానంలో నిలిచింది. దేశంలో మారుతున్న ప్రజల జీవనశైలికి, ఆవిరైపోతున్న ఆనందానికి ఇది నిదర్శనం.

'జీవితం ఓ ప్రయాణం అయితే, ఆయుష్షు దానికి ఇంధనం. అది క్షీణిస్తే.. మన గమ్యం ఆగిపోతుంది' అంటాడో రచయిత. పౌష్టికాహారం, కాలుష్య రహిత వాతావరణం, రక్షిత మంచినీరు, వైద్య, ఆరోగ్య సౌకర్యాలు, మానసిక ప్రశాంతత వంటి అనేక కారణాలు ఆయుఃప్రమాణాల మెరుగుదలకు దోహదపడతాయని నిపుణులు చెబుతున్నారు. డోలీ మోతల వికసిత భారతంలోని గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్యులు అందుబాటులో వుండాలి. ఈ ప్రమాణాలను సాధించినప్పుడే ప్రజల ఆయుర్దాయం మళ్లీ పెరుగుతుంది. 'ప్రతి మార్పు ఒక చిన్న అడుగుతో ప్రారంభమౌతుంది' అంటారు. ప్రజా సంక్షేమానికి తిలోదకాలిచ్చి కార్పొరేట్ల సేవలో తరిస్తున్న ప్రభుత్వాలకు, గణాంకాల వెనుక గోచరిస్తున్న ఈ హెచ్చరిక ఓ గుణపాఠం కావాలి. ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వాలు బాధ్యత వహించాలి. 'ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం అంటే, భవిష్యత్తును నిర్లక్ష్యం చేయడమే' అంటారు విక్టర్ హ్యూగో. దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే, ప్రజల ఆయుర్దాయం పెరగాలి. ప్రభుత్వాలు ఆరోగ్య రంగానికి పెద్దపీట వేయాలి. ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలి. అప్పుడే ప్రజల ఆయుఃప్రమాణాల్లో మెరుగుదల నమోదవుతుంది.

## షేక్ ఆహ్మాథ్ కి జన్మదిన శుభాకాంక్షలు



కోవూరు (పలనాడు జ్యోతి) జూలై 18 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం వైయస్సార్సీపి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సంయుక్త కార్యదర్శి మరియు పడుగు పాడు ఉప సర్పంచ్ షేక్ ఆహ్మాథ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు మీరు ఇటువంటి జన్మదినాలు మరెన్నో మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను కోవూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం

# మనసులో మాట

## నా పుస్తకాన్ని పెద్దబాలశిక్షతో పోల్చారు...






ఆడవాళ్లు మగవాళ్లకన్నా తక్కువకాదు, అలా అని ఎక్కువా కాదు అంటారు డా. నిశ్చిత ముప్పవరపు. అనాదిగా మహిళలపై సాగుతోన్న అణచివేతపై అక్షరాస్త్రం సంధించారామె. స్త్రీ, పురుష సమానత్వం ఇతివృత్తంగా సమాజ పరిణామక్రమంలో అద్వితీయమైన పాత్ర పోషించిన ధీరోదాత్త మహిళలను పరిచయం చేస్తూ 'ఆమే...ఆకాశం' పుస్తకం రాశారు. ఆ పుస్తకాన్ని పెద్దబాలశిక్షతో పోల్చారు ప్రముఖ స్త్రీవాద రచయిత్రి ఓల్గా. ప్రఖ్యాత దర్శకుడు త్రివిక్రమ్, తమిళనాడు సీఎం స్టాలిన్ తదితర ప్రముఖులు అభినందించారు. తాను స్త్రీవాదిని కాదంటూనే, మహిళలపై వివక్షను ప్రశ్నిస్తున్న నిశ్చిత పుస్తకంలోని విశేషాల గురించి నవ్యతో ముచ్చటించారు.

"వృత్తిరీత్యా నేనొక వైద్యురాలిని. అంతకు ముందుగా నేనొక మహిళను. అలా అని స్త్రీ వాదిని కాదు. కానీ మగవాళ్లతో సమానంగా ఆడవాళ్లు ప్రతి రంగంలో తమదైన ముద్రతో రాణించగలరని బలంగా నమ్ముతాను. గతంలోకి ఒకసారి తొంగిచూస్తే... అణచివేత, అసమానతలను దాటి, ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లిన వీరవనితలెందరో మనకు కనిపిస్తారు. వారి స్ఫూర్తిని ఆధునిక మహిళలకు తెలియజేయాలనే సంకల్పంతో 'ఆమే...ఆకాశం' పుస్తకం రాశాను. అయితే, ఇది స్త్రీ పక్షపాత వైఖరితో మాత్రం ఉండదు. లాలిత్యం కలిగిన ఆడవాళ్లు అవసరమైనప్పుడు అంతే కఠినంగానూ మారాలంటాను. సమాజం పట్ల అంతే బాధ్యతగానూ మెలగాలని నమ్ముతాను. అమ్మాయిలు ప్రశ్నించడాన్ని ఇప్పటికీ మన సమాజం అంగీకరించదు. నా బాల్యంలో ఇరుగు పొరుగు ఇళ్ళలోని ఆడవాళ్లను, స్నేహితురాళ్లను... వాళ్ల ఇళ్లల్లో ఎదుర్కొంటున్న సవాళ్లను చూసినప్పుడు 'అసలు స్త్రీ అంటే ఏమిటి ?' అనే ప్రశ్న నన్ను వెంటాడేది. అదే సమయంలో 'వాడికేం మగాడు' వంటి మాటలు నన్ను తీవ్రంగా ఆలోచింపచేసేవి. అలా నా ప్రశ్నలకు జవాబును శోధించే క్రమంలో దేశ, విదేశ సాహిత్యాలను, చరిత్ర, రాజనీతి శాస్త్ర పుస్తకాలను చదవడం మొదలుపెట్టాను. అందులో భాగంగా మరికొన్ని అరుదైన పుస్తకాలను సేకరించాను. అవన్నీ తరతరాలుగా ఆడవాళ్లపై కొనసాగుతోన్న అమానుషాలపై సాటి మహిళలే ఎక్కు పెట్టిన అక్షర ఫిరంగులు.! అందులో నా అక్షరాలు, నా గొంతు కూడా ఉండాలనుకున్నాను. అదే నా రచనకు తొలి ప్రేరణ. 'ఆమే...ఆకాశం' పుస్తకాన్ని ప్రముఖ స్త్రీవాద రచయిత్రి ఓల్గా పెద్దబాలశిక్షతో పోల్చారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ వంటి ప్రముఖుల సైతం దీన్నొక మంచి పుస్తకంగా కొనియాడారు. ధీరోదాత్త మహిళల పరిచయం...ఈ పుస్తకంలో ఆదిమ కాలం, రాతి యుగం...ఇలా ప్రాచీన చరిత్రలో మహిళల మహోన్నత పాత్రను సైతం ప్రస్తావించాను. ఇంటి నిర్మాణాన్ని, విల్లు తయారీని ఆడవాళ్లే కనుగొన్నారనేది చరిత్ర కారుల అభిప్రాయం. ఇలా సమాజ పరిణామ క్రమంలో ఆడవాళ్ల సృజనను, శ్రమను సంక్షిప్తంగా వివరణలతో సహా ప్రస్తావిస్తూ రాశాను. అందుకు చారిత్రక పరిశోధనల తాలూకూ విషయాలనూ పుస్తకంలో ఉదాహరించాను. సింధూనాగరికతలోను, వేదకాలంలోను ఆడవాళ్ల స్థితిగతులు తాలూకా విశేషాలను 'ఆమే...ఆకాశం' పుస్తకంలో పొందుపరిచాను. ముఖ్యంగా మలివేదకాలంలో పితృస్వామ్య వ్యవస్థ ఆవిర్భావం తర్వాత తలెత్తిన మార్పులనూ అందులో చర్చించాను. ఆ కాలంలోనే వచక్నుడు కుమార్తె గార్గి వేదాభ్యాసం పట్ల జిజ్ఞాసతో ఉపనయనం కూడా చేయించుకున్నదనే విషయంతో పాటు లోపాముద్ర, మైత్రేయి గురించిన అరుదైన వివరాలు నా పుస్తకం ద్వారా తెలుసుకోవచ్చు. క్రీ.పూ రెండవ శతాబ్దంలోనే తొలి శాతకర్ణికి పరిపాలన విషయంలో అండగా నిలిచిన ఆయన సతీమణి నాగనిక, ఆ తర్వాత కాలంలో రాజ్య పాలనలో మమేకమైన మహారాణి దిద్దా, విలాసదేవి, ప్రభావతీ గుప్త, సుగంధ, నాయకురాలు నాగమ్మ, బెలవాది మల్లమ్మ, కేలడి చెన్నమ్మ, రోకలి ఓబవ్వ, బీబీ దలైర్ కౌర్, రజియా సుల్తానా...ఇలా ఒకరా, ఇద్దరా ఆ తర్వాత స్వాతంత్ర్యోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం తదితర చారిత్రక ఘటనల్లో కథానాయకుల్లా నిలిచిన ధీరోదాత్త మహిళలను ఈ పుస్తకం ద్వారా పరిచయం చేశాను. సామాజిక బాధ్యతతో మెలగాలి...మహిళలను మరింత అణచివేసేందుకు మైల వంటి ఆచారాలు, కళావంతుల పేరుతో దేవుడి కొలుపు వంటి సంప్రదాయాలు ఉనికిలోకి వచ్చిన విషయాలనూ సోదాహరంగా 'ఆమే... ఆకాశం' పుస్తకం ద్వారా చర్చకు పెట్టాను. అయితే, ఆడవాళ్లను తక్కువగా చూసే సంస్కృతి భారతదేశానికే పరిమితమై లేదు. బాగా అభివృద్ధి చెందిన స్కాండిలేవియన్ దేశాల్లోనూ ఏదో ఒక రూపంలో మహిళలు వివక్షను ఎదుర్కొంటూనే ఉన్నారు. అయినా, అన్నీ రంగాల్లో ఆమె..అసమాన ప్రతిభను కనపరుస్తుంది. ఆటో నడపడం మొదలు అంతరిక్ష యానం వరకు అన్నింటా తానై నిలుస్తుంది. మూఢవిశ్వాసాలు, సంకుచిత సంప్రదాయాలు, అమానుష కట్టుబాట్లను దాటి ఆధునిక మహిళ నానాటికి ముందుకెళుతుంది. ప్రతి రంగాన్ని తన పాదాక్రాంతం చేసుకుంటోంది. అయితే, ఈ అభివృద్ధి క్రమంలో సిగరెట్లు, మద్యం తాగడంలో మగవాళ్లకు ఏమాత్రం ఆడవాళ్లూ తీసిపోకూడదు వంటి విపరీత పోకడలను నాపుస్తకం సమర్థించదు.

# ఆయుష్

## ఉజ్జయి ప్రాణాయామం



ప్రాణాయామం ప్రాణాధారమైన ఆక్సిజన్ సరఫరా సవ్యంగా జరగడానికి తోడ్పడుతుంది. క్రమం తప్పక ఉజ్జయి ప్రాణాయామాన్ని సాధన చేస్తే, శ్వాస నెమ్మదించి, నాడీ శుద్ధి జరిగి రోగనిరోధకశక్తి పెరుగుతుంది.

ఉజ్జయి అంటే?'ఉజ్' అంటే పైకి కదలడం, 'జయి' అంటే విజయం. ఉజ్జయి అంటే స్థూలంగా విజయవంతం అని అర్థం. ఉజ్జయి ప్రాణాయామం అంటే, విజయవంతమైన శ్వాస అని అర్థం. ఈ ప్రాణాయామం ద్వారా ఊపిరితిత్తులు పూర్తిగా, అన్ని దిక్కులకూ విప్పారతాయి. ఛాతీ పైకి లేచి, విస్తరిస్తుంది.

ఓషన్ బ్రీత్ఉజ్జయి ప్రాణాయామం ఊపిరితిత్తుల్లోకి చేరుకోడానికంటే ముందే గాలిని వెచ్చబరుస్తుంది. ఫలితంగా శరీరంలో వేడి జనించి, టాక్సిన్లు విసర్జితమవుతాయి. శ్వాస పీల్చుకోవడం, వదలడం నాశికా రంధ్రాల ద్వారానే జరుగుతుంది. గాలిని నేరుగా గొంతు లోపలికి పీల్చుకోవడం మూలంగా, ఆ ప్రదేశంలోని కండరాలు కుంచించుకుని హిస్స్ మనే శబ్దం వెలువడుతుంది. ఆ శబ్దం సముద్రపు హోరును తలపించేలా ఉంటుంది కాబట్టి ఈ శ్వాసను ఓషన్ బ్రీత్ అని కూడా అంటారు. ఇలా గొంతులో గాలి ప్రవహించే మార్గం ఇరుకుగా మారేకొద్దీ, గాలి ప్రవాహ వేగం పెరుగుతుంది. అయితే గొంతు నుంచి వెలువడే శబ్దం సాధన చేసే వ్యక్తికి మాత్రమే వినిపించేలా తక్కువ శబ్దాన్ని వెలువరించాలి. అంతకంటే పెద్ద శబ్దం వస్తుందంటే, స్వరపేటికలు ఒత్తిడికి లోనవుతున్నాయని అర్థం చేసుకోవాలి. నాశికా రంధ్రాల గుండా గాలి, లోపలికి, బయటకు ప్రవహించాలి. పెదవులను మూసి ఉంచాలి. శ్వాస దీర్ఘంగా, సూక్ష్మంగా, ఊపిరితిత్తుల్లోని ప్రతి కణానికీ ఆక్సిజన్ సోకేలా సాగాలి. గాలిని లోపలికి పీల్చుకున్నప్పుడు, ఊపిరితిత్తులు నడుము రెండు పక్కలకూ, వెన్ను వైపుకూ, రెండు కాలర్ బోన్స్ వైపుకూ విస్తరిస్తాయి. ఫలితంగా అంతర్గత అవయవాలు మర్దనకు గురవుతాయి. సరిపడా ప్రాణాధారమైన ఆక్సిజన్ శరీరంలోకి చేరుకుంటుంది. ఉజ్జయి ప్రాణాయామం రోజుకు ఒకసారి 10 నుంచి 12 నిమిషాల పాటు సాధన చేయడం వల్ల ఫలితం ఉంటుంది. అయితే ప్రారంభంలో సాధన కష్టంగా అనిపించినా, క్రమేపీ తేలికవుతుంది.

ఆరోగ్య ప్రయోజనాలుశ్వాస వేగం నెమ్మదిస్తుంది కాబట్టి, ఉజ్జయి ప్రాణాయామంతో ఆయుష్షు పెరుగుతుంది. ఈ ప్రాణాయామంతో పొందే ఆరోగ్య ప్రయోజనాలు మరెన్నో ఉన్నాయి. శరీరంలో శక్తి మార్గాలైన నాడులు శుద్ధి అవుతాయి మానసిక ఏకాగ్రత, ఆలోచనల్లో స్పష్టత వస్తుంది జ్ఞాపకశక్తి పెరుగుతుంది చర్మపు ఆరోగ్యం మెరుగవుతుంది నాడీ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది కంటి నిండా నిద్ర పడుతుంది స్వాంతన చేకూరడంతో పాటు మనసు, శరీరం ఉపశమనం చెందుతాయి. సైనస్ ఒత్తిడి తొలుగుతుంది. తలనొప్పులు తగ్గుతాయి. జీర్ణ, నాడీ వ్యవస్థలు బలపడతాయి.

జాగ్రత్తలు గుండె జబ్బులు, అధిక రక్తపోటు ఉన్నవాళ్లు ఈ ప్రాణాయామంలో బంధ, శ్వాస నిలిపి ఉంచడం లాంటివి కలిపి సాధన చేయకూడదు. తల తిరిగితే, సాధనను ఆపి, మామూలుగా గాలి పీల్చుకోవాలి. ప్రాణాయామం చేస్తున్నప్పుడు గొంతును బిగపట్టకూడదు. పీల్చుకునే గాలి మోతాదును ఎటువంటి పరిస్థితుల్లోనూ బలవంతంగా అవసరానికి మించి పెంచకూడదు. శ్వాస స్థిరంగా, నెమ్మదిగా, లయబద్ధంగా సాగాలి.

ఒత్తిడి వదిలించే యోగా

ఉదయం లేచినప్పటినుంచి కెరీర్‌కోసం ఉరుకుల పరుగులే. దీని వల్ల ఒత్తిడి సహజంగానే కలుగుతుంది. అయితే శరీరానికి వ్యాయామంతో పాటు మనసుకూ ప్రశాంతత ఉండటంతో పాటు ఒత్తిడి చిత్తవ్వాలంటే యోగా తప్పనిసరి. ఆనంద బాలాసనంమనసుకు, శరీరానికి సాంత్వన చేకూర్చే ఆసనం ఇది. పిరుదులు, వెన్ను, కటి విశాలపరిచే ఆసనం కూడా ఇదే. ఈ ఆసనం ఎలా వేయాలంటే....

వెల్లకిలా పడుకుని కాళ్లు మడవాలి. రెండు కాళ్లూ పైకి లేపి, పాదాల వేళ్లను రెండు చేతులతో పట్టుకోవాలి. కాళ్లను మరింతగా ఛాతీవైపు లాగి, వెడల్పు చేయాలి. ఈ భంగిమలో వెన్ను చదునుగా ఉంచాలి. ఈ భంగిమలో 30 సెకన్లు ఉండాలి.బాలాసనంఈ ఆసనం యోగాభ్యాసంలో అత్యంత అవసరం. వెన్ను, పిరుదులు, తొడలు, కాలి గిలకలకు వ్యాయామాన్ని అందించే ఈ ఆసనంతో ఒత్తిడి, ఆందోళనలు అదుపులోకి వస్తాయి. ఈ ఆసనం ఎలా వేయాలంటే....

మోకాళ్లు, కాలి గిలకల ఆధారంగా కూర్చోవాలి. నుదురు నేలకు తగిలేలా ముందుకు వంగాలి. చేతులు తల మీదుగా శరీరానికి సమాంతరంగా చాపి ఉంచవచ్చు లేదా శరీరం పక్కగా చాపుకోవచ్చు. ఊపిరి మీద ధ్యాస ఉంచి, ఈ భంగిమలో 30 సెకన్లు ఉండాలి.

భుజంగాసనం

పొట్టమీద బోర్లాపడుకోవాలి. పక్కటెముకల దగ్గర చేతులను నేలమీద ఆనించి ఉంచాలి.



## మసాలా శాండ్విచ్



కావలసిన పదార్థాలు: బ్రెడ్ ముక్కలు- పన్నెండు: ఉల్లి, టొమాటో, క్యాప్సికమ్, దోసకాయ- ఒక్కొక్కటి, ఆలుగడ్డ- మూడు (ఉడికించి మెత్తగా చేసినవి), కొత్తిమీర తరుగు- కప్పు, పచ్చి మిర్చి- రెండు, చాట్ మసాలా- అర స్పూను, ఆవాలు, జీలకర్ర- అర స్పూను, కరివేపాకు- రెండు రెబ్బలు, ఇంగువ- చిటికెడు, నూనె, ఉప్పు, నీళ్ళు, బటర్- తగినంత.

తయారుచేసే విధానం: ముందుగా కొత్తిమీర, చాట్ మసాలా, పచ్చి మిర్చిని రుబ్బుకోవాలి. పాన్‌లో నూనెవేసి ఆవాలు, జీలకర్ర చిటపటలాడాక ఇంగువ వేయాలి. పచ్చి మిర్చి, పసుపు, కరివేపాకు వేసి కలపాలి. నిమిషం తరవాత ఆలు జతచేసి వేయించి పక్కనపెట్టాలి. ఉల్లి, టొమాటో, క్యాప్సికమ్, దోసకాయను గుండ్రంగా కోసుకోవాలి. బ్రెడ్ ముక్కలపై బటర్ రాసి, దాని పైన కొత్తిమీర చట్నీని అంతా రాయాలి. ఆ పైన కూరగాయల ముక్కల్ని పెట్టి కొత్తిమీర చట్నీ రాసిన మరో బ్రెడ్ ముక్కతో మూస్తే మసాలా శాండ్విచ్ రెడీ.


## క్యాబేజీ చనా దాల్

కావలసిన పదార్థాలు: క్యాబేజి- ఒకటి, శనగలు- అర కప్పు, పచ్చి కొబ్బరి- అర కప్పు, ఉల్లి ముక్కలు- అర కప్పు, వెల్లుల్లి రెబ్బలు- అయిదు, కరివేపాకు- రెండు రెబ్బలు, పచ్చి మిర్చి- ఒకటి, పసుపు- అర స్పూను, కారం- అర స్పూను, ఆవాలు, జీలకర్ర- అర స్పూను, కొత్తిమీర తరుగు- స్పూను, ఇంగువ- చిటికెడు, ఉప్పు, నూనె, నీళ్లు- తగినంత.

తయారుచేసే విధానం: ముందుగా శనగల్ని గంట పాటు నానబెట్టాలి. పాన్‌లో నూనె వేసి ఆవాలు, జీలకర్ర చిటపటలాడించి ఇంగువ, ఉల్లి, వెల్లుల్లి ముక్కలు, కరివేపాకు కలిపి వేయించాలి. దీంట్లోనే క్యాబేజీ, పచ్చి శెనగలు, మిర్చి వేసి బాగా కలిపి మూత పెట్టాలి. అవసరమైతే అర కప్పు నీళ్లు కూడా వేయొచ్చు. క్యాబేజీ సగం ఉడికాక కొబ్బరి కలిపి మళ్లీ మూతపెట్టాలి. అయిదు నిమిషాల తరవాత స్టవ్ కట్టేసి పైన కొత్తిమీర తురుము చల్లాలి.

# ఓం అంతర్యామి

## లక్ష్యం సిద్ధించాలంటే..



ఉద్యమేన హి సిధ్యంతి కార్యాణి, న మనోరథైః
న హి సుప్తస్య సింహస్య ప్రవిశంతి, ముఖే మృగాః

మనిషి లక్ష్యం కోసం లక్ష్య సాధన కోసం జీవించాలి. సింహం గొప్ప పరాక్రమం కలిగిన జంతువు. అది అడవి రాజు. అయినా ఆహారం కోసం గుహ నుండి బయటకు వెళ్ళవలసిందే. అంతే తప్ప జంతువులు తమంతట తాముగా సింహం నోట్లో చొరబడి ఆహారం కావు కదా! అలాగే ఏ కార్యాన్నయినా సాధించాలంటే మన వంతు ప్రయత్నం చెయ్యవలసిందే. ప్రయత్నం లేకుండా... ఆ కార్యం జరగాలని మనసులో అనుకుంటూ కూర్చుంటే విజయం సాధించలేమని ఈ సుభాషితం అర్థం.

'నేను' ఎవరిని? ఈ జీవితం ఎందుకోసం? మన లక్ష్యం ఏమిటి? లక్ష్య సిద్ధి కోసం మనం చేయాల్సిన ప్రయత్నం ఏమిటి? వైజ్ఞానికపరంగా ఎంత పురోగతి సాధించినా, సిరిసంపదలు కూడబెట్టినా, కీర్తి ప్రతిష్టలు సాధించినా... సత్యమైన ఆనందం, అనుభూతి పొందగలిగామా? వేదాలు, ఉపనిషత్తులు, రామాయణ, మహాభారతాలతో మన లక్ష్యాన్ని చేరడానికి దారి చూపడానికి ప్రయత్నించిన మాట నిజమే. కానీ దైవచింతన, ధర్మచింతనతో జీవించేవారు సైతం కలికాలపు ప్రభావంతో డబ్బు వ్యామోహంలో పడిపోతున్నారు. దానికి దాసోహమై, స్వార్థంతో వ్యవహరిస్తున్నారు. విలువలు మట్టిపాలయ్యాయి. ప్రాపంచిక సుఖాల వెంపర్లాటలో మనిషి పతనం అయ్యాడు.

ఈ పరిస్థితి మారాలంటే మనిషిలోని దైవీ గుణాలు, శక్తులు బహిర్గతం కావాలి. సింహం గుహ నుంచి బయటకు వచ్చినట్టు మనిషిలోని శక్తులు, దైవీ సంపద జాగృతం కావాలి. శాంతి, పవిత్రత, ప్రేమ, ఆనందం, ఆత్మీయత అనుబంధం అనురాగం... ఇవన్నీ మన సహజ గుణాలు. ఇవి మళ్ళీ మనలో చిగురించాలి. మనిషి పరివర్తన చెంది, సమాజ పరివర్తనకు సహకరించాలి. అప్పుడే నూతన సమాజ నిర్మాణం జరుగుతుంది.

RNI. No. APTEL/2023/86199

# సచివాలయ ఉద్యోగులు మరింత మెరుగ్గా పనిచేయాలి

## అంగన్వాడీ సిబ్బంది మరింత చురుకుగా పని చేయాలన్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





పలనాడు జ్యోతి: ప్రజా సమస్యల పట్ల సచివాలయ ఉద్యోగులు మరింత మెరుగ్గా పనిచేయాల్సిన అవసరం ఉందని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో వివిధ సమస్యలపై సచివాలయాలకు వస్తున్న ప్రజల పట్ల సచివాలయ ఉద్యోగులు సమన్యాయం పాటించి ,వారు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరము పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని సందర్భంగా ఆయన సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావుతోపాటు ఇతర మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతి పెద్దపీట మంత్రి పొంగులేటి వ్యాఖ్య...

## మహిళలను ఆర్థికంగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే పాయం ప్రసంశ...!




వినపాక నియోజకవర్గం, బూర్గంపహాడ్ మండల పరిధిలోని స్థానిక మార్కెట్ యార్డ్ నందు తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరా మహిళా శక్తి పథకం,మహిళా సంబరాలు-2025బిలో భాగంగా స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజి ద్వారా 229 మందికి రూ 19.18 కోట్లుఅలాగే వడ్డీ లేని రుణాలు 3341 మందికి 3.26 కోట్ల రూపాయలను సంబంధిత మహిళా సంఘాలకు ఆయా జిల్లాస్థాయి అధికారులు మరియుపాలనాయంత్రాంగం సమన్వయంతో సంబంధిత చెక్కులను అందజేసిన రాష్ట్ర రెవిన్యూశాఖ, గృహనిర్మాణము మరియు సమాచార మరియు స్థానిక గౌరవ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుగారు మహిళా అభ్యున్నతికి మరికొన్ని సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




# చీరందంలో రెజీనా క్లీన్ అండ్ గ్రీన్!



అయితే రెజీనా చీర ధరించడానికి ఇక్కడో ప్రత్యేకత ఉంది. బీచ్ లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా బీచ్ లో ఉన్న చెత్తా చెదారం చేతికి గ్లౌవ్స్ వేసుకుని క్లీన్ చేస్తోంది. చెన్నై బ్యూటీ రెజీనా షెడ్యూల్ ఎంత బిజీగా ఉందో తెలిస్తే స్టన్ అవ్వాల్సిందే. జయాపజయాలతో సంబంధం లేకుండా అమ్మడు సినిమాలు చేస్తోంది. గతేడాది మూడు రిలీజ్ లతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అంతకు ముందు ఏడాది నాలుగు రిలీజ్ లతో థియేటర్లో కనిపించింది. మరి ఇందులో విజయాలు ఎన్ని అంటే బూతద్దం పెట్టి వెతికినా ఒక్క విజయం కూడా కనిపించదు. మరి 2024 లో పరిస్థితి ఏంటి? అంటే ఆ రెండు సంవత్సరాలను మించి సినిమాలు చేస్తోంది. మరో క్రేజీ కాంబో షురూ ప్రస్తుతం ఆరు సినిమాలు చేతిలో ఉన్నాయి. తమిళ్..హిందీలో కలిపి అన్ని సినిమాలకు కమిట్ అయింది. అయితే వీటిలో 'ఉత్సవం' అనే తెలుగు సినిమా ఒకటి ఉంది. కానీ ఇది డిలే అవుతోన్న ప్రాజెక్ట్. దాంతో సంబంధం లేకుండా రెజీనా మిగతా సినిమాలతో బిజీగా ఉంది. దాదాపు 17 ఏళ్లగా ఇండస్ట్రీలో ఇలా జర్నీ కొనసాగించడం అంటే చిన్న విషయం కాదు. సక్సెస్ లుంటే తప్ప అవకాశాలు రాని రోజుల్లో రెజీనా మాత్రం అందుకు భిన్నంగా సినిమా అవకాశాలు అందుకుంటుంది.

# జాన్వీ.. ఇప్పుడే అసలు గేమ్ మొదలైంది..



సెకండ్ మూవీగా ఫీ మేల్ ఒరియాంటెడ్ కథతో రియల్ లైఫ్ ఎయిర్ ఫైటర్ గుంజన్ సక్సేనా బయోపిక్ లో జాన్వీ కపూర్ నటించింది అతిలోక సుందరి శ్రీదేవి వారసురాలిగా బాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అందాల భామ జాన్వీ కపూర్. మొదట్లోనే ఆమెకు బ్యాక్ గ్రౌండ్ ద్వారా మంచి అవకాశాలు వచ్చాయి. తండ్రి బోణి కపూర్ కూడా బాలీవుడ్ బడా నిర్మాత కావడంతో జాన్వీ కపూర్ కి కరణ్ జోహార్ ధర్మ ప్రొడక్షన్ లో మొదటి అవకాశం వచ్చింది. సైరత్ రీమేక్ ధఢక్ తో ఆమె హీరోయిన్ గా అడుగుపెట్టి సూపర్ హిట్ అందుకుంది. సెకండ్ మూవీగా ఫీమేల్ ఒరియాంటెడ్ కథతో రియల్ లైఫ్ ఎయిర్ ఫైటర్ గుంజన్ సక్సేనా బయోపిక్ లో జాన్వీ కపూర్ నటించింది. ఆ మూవీ పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. తరువాత ఈ బ్యూటీ చేసిన సినిమాలు ఏవీ కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. అవన్నీ కూడా బోనీ కపూర్ నిర్మించినవే కావడం విశేషం. కూతురు కెరీర్ కోసం బోణి కపూర్ చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆ సినిమా పడుంటే..! అయితే కూతురుని బాలీవుడ్ లో నిలబెట్టడానికి బోనీ కపూర్ చేసిన ప్రయత్నాలు పెద్దగా సక్సెస్ కాలేదు. ఆ సినిమాలు ఆమెకి ఆశించిన స్థాయిలో గుర్తింపు తీసుకురాలేదు. అయితే తెలుగులో ఊహించని విధంగా దేవర మూవీలో జూనియర్ ఎన్టీఆర్ కి జోడీగా నటించే అవకాశం ఈ అమ్మడు సొంతం చేసుకుంది. పాన్ ఇండియా లెవల్ లో ఈ మూవీ తెరకెక్కుతోంది. దసరాకి ప్రేక్షకుల ముందుకి రానుంది. మూవీపైన భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇప్పుడు రామ్ చరణ్ కి జోడీగా 16లో జాన్వీ కపూర్ హీరోయిన్ గా ఖరారు అయ్యింది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో ఈ మూవీ సిద్ధం అవుతోంది. తాజాగా ఓపెనింగ్ కార్యక్రమం జరిగింది. పాన్ ఇండియా లెవల్ లో భారీ బడ్జెట్ తోనే ఈ మూవీ తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. ఇన్ని రోజులు బాలీవుడ్ లో ఎన్ని సినిమాలు చేసిన జాన్వీ కపూర్ కి ఆశించిన గుర్తింపు రాలేదు.


# డబుల్ ఇస్మార్ట్ రెమ్యునరేషన్.. ఇది అసలు మ్యాటర్



ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా రేంజ్ లో డబుల్ ఇస్మార్ట్ మూవీ రామ్ పోతినేని చేస్తున్నాడు. టాలీవుడ్ లో ఎనర్జిటిక్ హీరోగా తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకున్న నటుడు రామ్ పోతినేని. ఈ జెనరేషన్ యువ హీరోలలో స్టైలిష్ లుక్ తో అమ్మాయిల కలల రాకుమారుడు అనే ఇమేజ్ కూడా రామ్ కి ఉంది. సక్సెస్, ఫెయిల్యూర్ తో సంబంధం లేకుండా అతను సినిమాలు చేసుకుంటూ వెళు న్నాడు. ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా రేంజ్ లో డబుల్ ఇస్మార్ట్ మూవీ రామ్ పోతినేని చేస్తున్నాడు. వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ ఇస్మార్ట్ శంకర్ కి సీక్వెల్ గా డబుల్ ఇస్మార్ట్ తెరకెక్కుతోంది. ఇదిలా ఉంటే ఈ సినిమాని రామ్ కెరియర్ లోనే భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. అయితే కొన్ని కారణాల వలన ఈ మూవీ షూటింగ్ ఆగింది. దీనికి రామ్ కారణం అనే ప్రచారం తెరపైకి వచ్చింది. ఇందులో ఎలాంటి వాస్తవం లేదని తెలుస్తోంది. కేవలం ఆర్థిక సమస్యల కారణంగా కొద్ది రోజులు మూవీ షూటింగ్ వాయిదా వేశారంట. ఆ సినిమా పడుంటే..! ఈ సినిమా కోసం రామ్ రెమ్యునరేషన్ తీసుకోకుండా ప్రాఫిట్ లో షేర్ తీసుకొని చేయడానికి సిద్ధం అయ్యాడు. ముందుగా అడ్వాన్స్ తీసుకొని చేయాలని అనుకున్న కూడా తరువాత నిర్ణయం మార్చుకొని ప్రాఫిట్ షేర్ కి ఒకే చెప్పాడు. దీంతో మళ్ళీ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. అయితే లైగర్ మూవీ ఇంపాక్ట్ డబుల్ ఇస్మార్ట్ మీద పడినట్లు తెలుస్తోంది. వీలైనంత వేగంగా పూరి జగన్నాథ్ ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ చేయడంపై ఫోకస్ చేశాడని తెలుస్తోంది.




# వేదిక నడుము మాయ.. బికినీ కంటే ఘాటుగా..



నటిగా కూడా కొన్ని సినిమాలతో అమ్మడు పలు అవార్డులను కూడా సొంతం చేసుకుంది. రెండు పదుల వయసులోకి రాకముందే సినిమా ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన అందాల వేదిక భాషతో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళుతోంది. ఈ బ్యూటీకి ఇప్పటివరకు ఇండస్ట్రీలో సాలిడ్ హిట్ అయితే పడలేదు. కానీ గ్లామరస్ బ్యూటీగా మాత్రం మంచి గుర్తింపు అయితే అందుకుంటుంది. నటిగా కూడా కొన్ని సినిమాలతో అమ్మడు పలు అవార్డులను కూడా సొంతం చేసుకుంది. అయితే ఆమె బ్యాడ్ లక్ ఏమిటో కానీ పెద్ద సినిమాలలో అవకాశాలు మాత్రం అస్సలు రావడం లేదు. ఇక ఎ మాత్రం ఖాళీగా ఉండకుండా అమ్మడు ప్రతి ఏడాది రెండు లేదా అంతకంటే ఎక్కువ సినిమాలు చేసుకుంటూ కనిపిస్తోంది. అలాగే నిత్యం సోషల్ మీడియాలో కూడా తన ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తోంది. ఆ సినిమా పడుంటే..! రీసెంట్ గా ఈ బ్యూటీ పోస్ట్ చేసి కొన్ని ఫోటోలు చూస్తే స్టన్ అవ్వాల్సిందే. ముఖ్యంగా తన నడుము అందాలతో ప్రతిసారి అమ్మడు సరికొత్తగా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది. ఇటీవల మరోసారి ఈ బ్యూటీ తన నడుముతో ఫోటోలకు ఫోజు ఇచ్చిన విధానం కుర్రాళ్ళ మనసులను దోచేసింది. గతంలో బికినీలో కూడా దర్శనమిచ్చిన ఈ బ్యూటీ ఎప్పటికప్పుడు సరికొత్తగా కనిపిస్తోంది అని కామెంట్స్ చేస్తున్నారు. ఇక వేదిక మహారాష్ట్రలో పుట్టి పెరిగింది.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)